

విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 8, డిసెంబర్ 2023 | 8 పేజీలు

సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి కలెక్టర్ విరాళం!

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : దేశ రక్షణలో ప్రాణాలకు ఎదురొడ్డి సైనికులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ అన్నారు.సాయుధ దళాల పతాక దినోత్సవం పురస్కరించుకుని గురువారం రాయచోటి కలెక్టరేట్ ఆవరణలో జిల్లా సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సాయుధ దళాల నిధికి విరాళాల సేకరణ కార్యక్రమాన్ని కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించారు. సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి తమ వంతు బాధ్యతగా జిల్లా కలెక్టర్ విరాళం అందజేశారు. అలాగే జిల్లాలోని సైనికులు, మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యులకు జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ శుభాకాంక్షలను తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... దేశ రక్షణలో భాగంగా సరిహద్దులలో ఎంతోమంది సైనికులు ప్రాణ త్యాగం చేశారని వారికి ప్రజలంతా రుణపడి ఉండాలన్నారు. భారత సైనిక దళాలు, మొక్కవోని దీక్షతో చూపిన దేశభక్తి, సాహసం, త్యాగాలపై దేశం గర్విస్తోందన్నారు. పాకిస్థాన్,

-2లో

మహిళల ఆర్థిక స్వావలంభనే ప్రభుత్వ ధ్యేయం

కలెక్టర్ వి.విజయ్ రామరాజు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : మహిళాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని.. మహిళా సాధికారత, ఆర్థిక స్వావలంభన దిశగా ముందుకు సాగుతోందని.. జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో.. జిల్లాలో 11 మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రభుత్వం మంజూరు చేసిన మహిళాశక్తి ఆటోలను సెర్ప్ పథకం ద్వారా ఉన్నతి పథకం క్రింద జిల్లా కలెక్టర్ వి.విజయ రామరాజు లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఉచిత డ్రైవింగ్ శిక్షణ లైసెన్స్ పత్రాలను లబ్ధిదారులకు అందజేసి.. మంజూరైన ఆటోలను కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఉన్నతి - మహిళాశక్తి పథకం కింద ఎస్సి, ఎస్టీ నిరుపేద మహిళలకు 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జిల్లాలో 11 మంది మహిళలకు వడ్డీ లేని రుణాల ద్వారా మంజూరైన ఆటోల ఇవ్వడం జరిగిందన్నారు.ఈ పథకం ద్వారా 10 శాతం లబ్ధిదారు వాటా చెల్లించగా.. మిగిలిన 90 శాతం వడ్డీ లేని రుణాన్ని ప్రభుత్వం బ్యాంకుల సహకారంతో అందిస్తోందన్నారు. ఈ రుణాన్ని 48 కంతులలో తిరిగి చెల్లించాల్సి ఉంటుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధి, మహిళా సంక్షేమం కోసం పాటుపడుతోందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను మహిళలు అర్హులందరూ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ఏపిడి ప్రసాద్, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, ఏరియా కోఆర్డినేటర్లు లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

దేశ రక్షణలో సైనికుల సేవలు వెలకట్టలేనివి: దేశ రక్షణలో ప్రాణాలను సైతం త్యగించి.. సాయుధ దళాల సైనికులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అన్నారు. సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం స్థానిక కలెక్టరేట్‌లో

-2లో

పోలీసు ఆరోగ్య భద్రత ద్వారా ఉచిత వైద్య సేవలు: ఎస్పీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆరోగ్య భద్రత పథకం ద్వారా అరుణాచలం ఆసుపత్రి పోలీసులతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా నాణ్యమై ఉచిత వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ సిద్దార్థ కౌశల్ పేర్కొన్నారు. నగరంలోని నాగరాజు పేటలో ఉన్న అరుణాచల ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సై స్సెస్లో ఎస్పీసిద్దార్థ కౌశల్ డాక్టర్ నిరంజన్‌రెడ్డి రెడ్డెప్పగారి, డాక్టర్ మమతేశ్వరిరెడ్డెప్పతో కలిసి ఏపి పోలీసు ఆరోగ్య భద్రత పథకాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యున్నత నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న అరుణాచలం ఇనిస్టిట్యూట్ మెడికల్ సైన్సెస్లో పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు ఏపి పోలీసు ఆరోగ్య భద్రత పథకం ద్వారా వైద్య సేవలు పొందాలన్నారు. పోలీసులు, వారి కుటుంబ సభ్యులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ప్రజల ప్రాణ, మాన, ఆస్తులట్ పరిరక్షణ సాధ్యమవుతుందన్నారు. నిత్యం విధి నిర్వహణలో ఎంతో ఒత్తిడికి

-2లో

అవినీతి చేశానని నిరూపిస్తే...

నా ఆస్తులు నీకు రాయిస్తా

ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: అవినీతితో రూ.2500కోట్లు సంపాదించానని టీడీపీ ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి నాపై విమర్శలు చేస్తున్నారని, వారు ఇరువురిలో ఎవరైనా సరే రూ.150కోట్లు చెల్లిస్తే నాకు సంబంధించిన సర్వ ఆస్తులు వారికి రాయిస్తానని ఎమ్మెల్యే రామల్లు ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే సమక్షంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున గురువారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం నాయకులు చేస్తున్న తప్పుడు ఆరోపణలకు ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత నాపై ఉందన్నారు. గత కొద్దిరోజులుగా టీడీపీ ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి తాను అవినీతికి పాల్పడుతూ రూ.2500కోట్లు సంపాదించానని పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో 2సంవత్సరాలు కరోనాతో రాష్ట్రం అతలాకుతలం అయ్యిందన్నారు. రెండున్నర సంవత్సరాల కాలంలో ప్రొద్దుటూరు ఎంతో అభివృద్ధి

-2లో

మహిళల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

అన్నమయ్యజిల్లా కలెక్టర్ గిరీష పిఎస్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: మహిళల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ పేర్కొన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయ ఆవరణంలో ఉన్నతి - మహిళాశక్తి పథకం ద్వారా డ్వాక్రా మహిళలకు మంజూరైన ఆటో రిక్షాలను జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఉన్నతి - మహిళాశక్తి పథకం కింద ఎస్సి, ఎస్టీ నిరుపేద మహిళలకు 2023- 24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వడ్డీ లేని రుణాల ద్వారా అన్నమయ్య జిల్లాలో 11 మంది మహిళలకు ఆటోలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో ఒక్కొక్క లబ్ధిదారు 10 శాతం వాటా చెల్లించాల్సి ఉంటుందన్నారు. మిగిలిన 90 శాతం వడ్డీ లేని రుణం ద్వారా 48 కంతులలో తిరిగి డబ్బు చెల్లించాల్సి ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధికి అనేక పథకాలు ప్రవేశపెడుతుందని అర్హులందరూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి చెందాలన్నారు. ఈ పథకం కింద అందించిన ఆటోలను లబ్ధిదారులు అమ్ముకోకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మహిళా లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆటోలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి సత్యనారాయణ, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, ఏరియా కోఆర్డినేటర్లు లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

కల్తీ ఆహార పదార్థాలు తయారీ చేస్తే చర్యలు

- జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్

విశాలాంధ్ర-రాయచోటి: కల్తీ ఆహార పదార్థా లను తయారు చేసేవారిపై చట్ట పరమైన చర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ వ్యాపారస్తులు, హోటల్ యజమా నులను హెచ్చరించారు. గురువారం రాయచోటి కలెక్టరేట్‌లోని స్పం దన హాలులో జిల్లా ఆహార భద్రతా శాఖ ఆధ్వర్యంలో జెసి అధ్యక్షతన ఆహార భద్రత పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో అన్నమయ్య జిల్లా ఆహార పదార్థాల వ్యాపారస్తు లు, రెస్టారెంట్, హోటల్, బేకరీ స్వీట్ షాపుల యజమా నులు పాల్గొన్నారు. ఈ సదస్సులో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజల ఆరోగ్య పరిరక్ష ణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్య తను ఇస్తోంది అన్నారు. ఆహార పదార్థాల వ్యాపారస్తులు నాణ్యతను, పరిశుభ్రతను విధిగా పాటించాల న్నారు. వంట నూనె ను రెండు, మూడు సార్లకం టే ఎక్కువ వాడకూడ దని సూచించారు. ఆహార పదార్థాల తయారీలో హానికరమైన రంగులు వదరాదని చెప్పారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి డాక్టర్ కే షమీమ్ భాష, ఫుడ్ సేఫ్టీ ట్రైనర్ డాక్టర్ సి అంజనేయులు పాల్గొన్నారు.

48 గంటల్లో రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మిచౌంగ్ తుఫాన్ మూలంగా రాష్ట్రములోని వివిధ ప్రాంతాల రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదంగా న్యాయం చేయాలని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ అన్నారు. ఈ సందర్భంగా మన్సూర్ అక్బర్ మాట్లాడు తూ వరి, పత్తి, మొక్కజొన్న, అరటి, టమోటా,ఉల్లి, మిర్చి, మొదలైన పంటలు చెరువులైపారుతున్నా రైతుల పక్షాన వైసీపీ ఎమ్మెల్యేలు నిలబడక పోవడం భాద్యతలేని వారుగా తయార య్యారని తెలిపారు. ప్రభుత్వం తరుపున జిల్లా కలెక్టర్లు కాల్ సెంటర్లు ఏర్పాటు చేసినప్పటికీ ప్రజలు విశ్వసించలేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం తక్షణ సాయం క్రింద 20 వేలు అందించాలని డిమాండ్ చేశారు. అధికార ఎమ్మెల్యేలు ప్రభుత్వం పైన ఒత్తిడి తెచ్చి 48 గంటల్లో సాయం అందె విదంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి జి. నజీర్, టీడీపీ నాయకులు ఆర్. హుస్సేన్, నాదెండ్ల దస్తగిరి, మంజూరు అహమ్మద్, బాబయ్య, యస్.ఇలియాస్ పాల్గొన్నారు.

వివిధ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష

విశాలాంధ్ర -కడప : జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం నందు డాక్టర్ కే. నాగరాజు జిల్లా వైద్య మరి ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో డివిజన్ల వారీగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు మరియు వైద్య సిబ్బందికి మేనేజ్మెం ట్ సమాచారం వ్యవస్థ పునరుత్పత్తి ఆరోగ్యము హెచ్ఎంఎఫ్ డబిలివ్, అనమోల్, అభా, కిల్కరి లింగ నిష్పత్తి మరియు వివిధ ఆరోగ్య కార్యక్రమాలపై పునుస్ఫరణ శిక్షణ తరగతుల ను 07.12.23 నుండి 18.12.23 వరుకు నిర్వహించ బడును. పై కార్యక్రమాల యందు పురోగతిని సాధించుటకు తక్కువగా ఉన్న సేవలు పురోగతి సాధించడానికి తీసుకోవా ల్సిన చర్యలు గూర్చి మరియు ఉన్నత స్థానంలో ఉండేలా చూడాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కే. నాగరాజు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉమా మహేశ్వర కుమార్, డాక్టర్ శశి భూషణ్‌రెడ్డి, డాక్టర్ రవిబాబు, రమేశ్ రెడ్డి, ఖాజా మొహిద్దిన్ పాల్గొన్నారు.

...స్వావలంభనే ప్రభుత్వ ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి) జిల్లా సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో... సాయుధ దళాల నిధికి విరాళాల సేకరణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భం గా సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి తమ వంతు బాధ్యతగా జిల్లా కలెక్టర్ మొదటి విరాళం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ రక్షణలో ప్రాణాలు కోల్పోయిన వీర జవాన్లకు వందనం సమర్పించేం దుకు, వారి కుటుంబాలకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి ఐజే రఘురామయ్య, సైనిక్ సంక్షేమ సంఘం సహాయ అధ్యక్షులు కె.వి.రావు, శ్రీహరి డిగ్రీ కళాశాల ఎన్ సిసి ఆఫీసర్ యూనుస్ బాషా, 30వ ఆంధ్ర బెటాలియన్ అధికారి సమయ్ సింగ్, సుబేదార్ నాగరాజు, సైనిక్ వెల్ఫేర్ సిబ్బంది, ఎన్ సిసి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

... కలెక్టరు విరాళం

(మొదటి పేజీ తరువాయి) చైనా యుద్ధ సమయాల్లో, కార్గిల్ యుద్ధం మరియు ప్రకృతి వైపరీత్యాల సమయంలో సైనికుల ధైర్య సాహసాలు, తెగువకు జాతి యావత్తు గర్విస్తోందన్నారు. పతాక నిధికి విరాళాలు అందిస్తే ఆదాయ పన్ను రాయితీ లభిస్తుందన్నారు. సాయుధ దళాల పతాక నిధికి ప్రజలు తమ వంతు బాధ్యతగా విరివిగా విరాళాలు ఇవ్వాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి ఐజే రఘురామయ్య, కార్యాలయ సిబ్బంది నవనీశ్వర్ రెడ్డి, సురేష్ కుమార్, ఎన్ సిసి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కరువును ఎదుర్కోవడంలో ప్రభుత్వం ఘోర వైఫల్యం

పీసీసీ మీడియా చైర్మన్ తులసి రెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: కరువు పరిస్థితుల ను ఎదుర్కోవడంలో ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని పీసీసీ మీడియా చైర్మన్ తులసి రెడ్డి ధ్వజ మెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ నిన్నటిదాకా కరువు సంభవించడంతో రైతులు కుదేలయ్యాం న్నారు. ఆ తర్వాత అనుకోకుండా వచ్చిన తుఫాను కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారు అన్నారు. అటు దుర్భిక్ష పరిస్థితులు ఇటు వరద పరిస్థితులను అంచనా వేయడంలో జగన్ సర్కార్ విఫలమైందని ఆరోపించారు. పదను వర్షం వచ్చినా బుడ్డ శనగ సాగు చేసేందుకు సమయం దాటిపోయిందని రైతులు తమ దృష్టికి తెచ్చినట్లు తులసి రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూమి ఇవ్వని కారణంగా విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు కాలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వాటాగా ఇవ్వాల్సిన నిధులు ఇవ్వని కారణంగా కడప - రాయచోటి - మదన పల్లి - బెంగులూరు నూతన బ్రాడ్ గేజ్ పనులు నిలిచి పోయాయని తెలి పారు. యుటిలై జేసన్ సర్టిఫికేట్ ఇవ్వని కారణంగా 2023-24 ఆర్థిక సంవత్స రానికి రాజధాని పెట్టుబడి క్రింద కేంద్రం నుండి రావాల్సిన నిధులు రాష్ట్రానికి రాలే దని వెల్లడిం చారు. వరం కావాల్సిన పోలవరం జగన్ ప్రభుత్వ నిర్వాకం కారణంగా శాపం అయిందని పేర్కొన్నా రు. రాష్ట్రం రాజధాని లేని రాష్ట్రంగా తయారయిం దని మండిపడ్డారు. తుఫాన్ ను ఎదుర్కోవడంలో ఘోర వైఫల్యం. తుఫాన్ బాధితుల కు తిండి పెట్టలేని దద్దమ్మ ప్రభు త్వం.అని ధ్వజమెత్తారు. తిరుమలలో భక్తులిచ్చిన విరాళాలతో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం లో నాణ్యమైన భోజనం పెట్టలేని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో వైకాపా ను సాగనంపి కాంగ్రెస్ ను అధికారం లోకి తేవడమే ఏకైక పరిష్కారం అని వెల్లడించారు.

మురికి నీరు తొలగింపు

విశాలాంధ్ర-సిద్ధవటం : సిద్ధవటం మండలం భాకరాపేట కడప చెన్నై రహదారి నందు ఉన్న వర్షపు నీరు డ్రైనేజీ పూర్తిగా గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జెసిబి యంత్రముతో నేషనల్ హైవే రోడ్డుపై ఉన్న నీరును తొలగించేందుకు గ్రామ సర్పంచ్ తుర్ర చిన్నక్క ఆధ్వర్యంలో వేగవంతంగా పనులు మొదలుపెట్టారు. సమస్యలు తలెత్తకుండా సిద్ధవటం మండల ఎస్సై పెద్ద ఓబన్న పాల్గొని వర్షపు నీరు డ్రైనేజీ వాటర్ వెళ్లే విధంగా గృహ నిర్మాణదారులకు దుకాణదారులకు అందరూ సహకరిం చాలని వారికి తెలియజేశారు. గ్రామాల్లో విష జ్వరాలు రాకుండా బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేసేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు ఉప సర్పంచ్ ప్రతినిధి నరసింహారెడ్డి, గ్రామ సచివాలయ సెక్రటరీ ప్రసాద్ రెడ్డ వీఆర్వో నాని పాల్గొన్నారు.

..నా ఆస్తులు నీకు రాసిస్తా

(మొదటి పేజీ తరువాయి) చేయడం జరిగిందన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాలల్లో అందింజడం జరిగిం దన్నారు. తెలుగుదేశం నాయకులు అభివృద్ధిపై మాట్లాడటం లేదని కేవలం ప్రజలలో తనపై విశ్వాసాన్ని కోల్పోయే విధంగా అవినీతికి పాల్పడి రూ.2500కోట్లు సంపాదిం చారని మాట్లాడటం ఎంతవరకు సమంజసం అన్నారు. ధర్మబద్ధంగా తాను రియల్ఎస్టేట్ వ్యాపారం చేసిన డబ్బు తోనే ప్రజాసేవ చేస్తున్నానని తెలిపారు. తెలుగు దేశం పార్టీ నాయకులకు పిలుపునిచ్చానని రూ.150కోట్లు తీసుకు రావాలని మరింత సమయం కావాలంటే వారం లేదా 10రోజులు వ్యవధి తీసుకొని డబ్బు తీసుకువస్తే నా సర్వఆస్థిని వారికి రాయిస్తానని ఇది మా కుటుంబసభ్యుల నిర్ణయం అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రమాదేవి, గరిశపాటి లక్ష్మిదేవి, రాగుళశాంతి, ఇర్ఫాన్, గౌస్, కమాల్‌బాషతో పాటు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

క్రీడలతోనే శారీరక, మానసిక ఆరోగ్యం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : శారీరక మానసిక ఆరోగ్యానికి క్రీడలు పునాది అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివా సులు పేర్కొన్నారు. గురవారం ఎంపిడిఓ కార్యాలయం వద్ద జరిగిన గ్రామ సచివాలయాలకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి క్రీడాకారులలో శారీరక మానసిక ఆరోగ్యాన్ని నింపడానికి ఆడుదాం ఆంధ్ర అనే వినూత్నమైన కార్యక్రమాన్ని ప్రవేశపె ట్టారన్నారు. ఇటువంటి అవకాశాన్ని క్రీడా కారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 15 నుండి 60 లోపు కలగి ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఆయా గ్రామ పంచాయతీలలోని గ్రామ సచివాలయలలో అనుభవం ఉన్న క్రీడలను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్దలూరు సుబ్బ రామరాజు, తహశీల్దార్ బి రామమోహన్, ఎంపిడిఓ జాషువా, ఇఓపిఆర్డి సిహెచ్ నాగార్జున రావు, ఎఒ కామేశ్వరరావు, జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, విపిఆర్ ఖండ్రిక సహకార సొసైటీ చైర్మన్ కొండూరు సుదర్శన్ రాజు, పాల్గొన్నారు.

.. ఉచిత వైద్య సేవలు

(మొదటి పేజీ తరువాయి) గురవుతున్న పోలీసులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్నారు. వారి సంక్షేమం కోసం ఎపి పోలీసు ఆరోగ్య భద్రత పథకంను ఆరుణాచలం ఆస్పత్రి యాజమాన్యంతో ఉచిత వైద్య సేవలు పొందేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారన్నారు.చేసుకోవడం జరిగిందన్నా రు. అరుణాచలం ఆసుపత్రిలో అత్యుత్తమ నాణ్యమైన వైద్య సేవలు పేదలకు అందుతుండడం ఎంతైనా అభినందనీయ మన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను అడిగి డాక్టర్ నిరంజన్ రెడ్డి నిఅడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నిరంజన్ రెడ్డి, డాక్టర్ మమతేశ్వర్ రెడ్డి ,ఆసుపత్రి ఏవో జంగా కోటిరెడ్డిలు ఎస్పీ సిద్ధార్థ కౌశల్ కు పూల మొక్క అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం సోహెల్ మాలిక్ ,అడిషనల్ ఎస్పీ ఎస్ ఎస్ ఎస్ వి కృష్ణారావు, ఏ ఆర్ డిఎస్పి రమణయ్య, వన్ టౌన్ సిఐ భాస్కర్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ సీతారామిరెడ్డి, వన్ టౌన్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి ,పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేచే శుద్ధినీటి కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక ముద్దనూరు రోడ్డులోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ప్రాంగణంలో పాఠశాల పూర్వపు విద్యార్థి సాయినాధరెడ్డి (ఎన్ఆర్ఐ) సహకారం తో డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన శుద్ధి నీటి కేంద్రాన్ని గురువారం స్థానిక ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ విద్యార్థు లకు శుద్దినీరు అందించాలన్న సంకల్పం అభినంద నీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి, తిప్పలూరు సహకార పరపతి సంఘం అధ్యక్షులు ఎస్.పుల్లారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు దాసరి సూర్యనారాయణరెడ్డి, కౌన్సిలర్ ఎరికల్‌రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు కెవి సుబ్బారెడ్డి, ఎర్రి రాజారెడ్డి, జక్కు చెన్నకృష్ణారెడ్డి, ఎస్.సుభాష్‌రెడ్డి, సాయి ప్రసాద రెడ్డితో పాటు మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాంజ నేయరెడ్డి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

వృద్ధులకు దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : పోరుమామిళ్ల మండలం టేకూరు పేట విచారణ లోని పునీత జోజప్ప గారి దేవాలయంలో విచారణలోని గ్రామాల నుండి వచ్చిన వృద్ధులు 120 మందికి పోరుమామిళ్లలోని ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్. గీత, తోమాస్ రెడ్డి చిత్తా దంపతులు వృద్ధులకు ఉచితంగా దుస్తులను పంపిణీ చేశారు. వాటిని సంస్థ ప్రతినిధులు జి. శ్రీకాంత్ రెడ్డి, ఎల్. ప్రసాద్‌రెడ్డిలు వృద్ధులకు అందజేశారు. ఈ సందర్భముగా వీరు మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా ఈ ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయ ని వాటిలో భాగంగానే ఈ పండుగ సమయాలలో దుస్తులు పంపిణీ కార్యక్రమం కూడా చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో విచారణ గురువులు రెవరెండ్. ఫాదర్. అనిల్ గ్రామాల నుండి వచ్చిన వృద్ధులు హాజరై సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

రితీష్ పాదయాత్రకు 'భూపేష్' సంఘీభావం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : బద్వేల్ అసెంబ్లీ నియోజకవర్గ వ్యాప్తంగా టీడీపీ యువ నాయకులు రితీష్‌కుమార్ రెడ్డి చేపట్టిన పాద యాత్రకు జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. కలసపాడు మండలం రెడ్డిపల్లె పంచాయతీ పరిధిలోని గంగాయపల్లె గ్రామం వద్ద నుండి గురువారం రితీష్‌రెడ్డి పల్లెపల్లెకు రితీష్ పేరుతో పాదయాత్ర చేపట్టడం జరిగిం ది. భూపేష్‌రెడ్డి పార్టీ రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమ ణా రెడ్డి పలువురు నాయకులు, కార్య కర్తలతో కలిసి అక్కడికి చేరుకొని రితీష్‌కు సంఘీభావం తెలపడంతో పాటు రితీష్ వెంట భూపేష్ పాదయాత్రలో పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన రామస్వామి రెడ్డి

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండు పల్లె మండల కేంద్రం లోని ఎం సి ఆర్ కళ్యాణ మండపంలో మాచిరెడ్డిగారి పల్లెకు చెందిన ఉపాధ్యాయు డు చెంద్రాయుడు కుమార్తె వివాహానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రామస్వామి రెడ్డి ఆశీర్వదించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మూడుకు వెంకట్రాంరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో చమర్తి

విశాలాంధ్ర - రాజంపేట: రాజంపేట పట్టణంలోని పాత బస్టాండ్ దగ్గర చెన్నై వారి ఎంజీఆర్ షాపింగ్ మాల్ నూతన ప్రారంభోత్స వం సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన చమర్తి జగన్ మోహన్ రాజు ను, ఎంజీఆర్ షాపింగ్ మాల్ మేనేజర్ మరియు బిల్డింగ్ అధినేత మారాతు చంద్రశేఖర్ నాయుడు, కృష్ణయ్య నాయుడు ఘనంగా సన్మానం చేసి, స్వామివారి చిత్రపటాన్ని అందించారు. అనంతరం చమర్తి జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ రాజంపేట పట్టణంలో బ్రాండెడ్ కంపెనీ ఎంజీఆర్ షాపింగ్ మాల్ ప్రారంభిం చడం చాలా సంతోషకరమని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్ర మంలో రాజంపేట మాజీ టిడిపి మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు,టిడిపి మండల ఉపాధ్యక్షుడు సతీష్ రాజు,పరుశురాం నాయుడు,జీవి సుబ్బరాజు,తులసి నాగేంద్ర, వెంకటేష్, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

బ్రహ్మ సాగర్‌లో పడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర -బ్రహ్మంగారిమఠం: మండల కేంద్ర పరిధిలో ఉన్న బ్రహ్మ సాగర్ రిజర్వాయర్లో ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన సాయి కుట్టి వీధి పోచిరెడ్డి వెంకట జయదేవరెడ్డి(38) బ్రహ్మ సాగర్ రిజర్వాయర్ పడి ప్రాణాలు కోల్పోయినట్లుగా బ్రహ్మంగారిమఠం ఎస్సై విద్యాసాగర్ తెలిపారు. వివరాల మేరకు పొద్దుటూరు పట్టణానికి చెందిన సాయి కుట్టి వీధి చెందినవారని పోచిరెడ్డి భారతి భార్య కి బ్రహ్మం గారి మఠం దర్శనానికి వెళుతున్నానని చెప్పి ఇంటి నుండి వచ్చినట్టుగావెంకటజయ దేవ రెడ్డిగా గుర్తించినట్లుగా ఆయిల్ మిల్లు అప్పులు వల్లనే ఆత్మహత్య చేసుకుని ఉంటారని కుటుంబ సభ్యులు ఉండవచ్చని అన్నారు. ఈ మేరకు పశువుల కాపరు ఇచ్చిన సమాచారం మేరకు బ్రహ్మంగారిమఠం ఎస్సై విద్యాసాగర్ తన సిబ్బందితో వెళ్లి మృతదేహాన్ని బ్రహ్మ సాగర్ నీటి నుండి బయటకు తీసి బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లుగా సమాచారం. పూర్తి వివరాలు కేసు నమోదు చేసి విచారిస్తామని కానిస్టేబుల్ రమణ ఎస్సై విద్యాసాగర్ అభినందించారు. వీరి వెంట పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్థాయిలో క్రీడా స్ఫూర్తిని వెలికి తీయడమే ఆడుదాం ఆంధ్ర..

విశాలాంధ్ర–లక్కిరెడ్డిపల్లె: గ్రామస్థాయిలో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి వారిలోని నైపుణ్యాన్ని వెలికి తీసి మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కావడమే జగనన్న ప్రవేశపెట్టిన ఆడదాం ఆంధ్ర కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలములోని స్థానిక ఎంపీడీవో సభావనంలో నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర కార్యక్ర మంలో భాగంగా పంచాయతీ కార్యదర్శులకు క్రీడా పోటీలకు సంబంధించిన సామాగ్రిని పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో వివిధ క్రీడా పోటీలు నిర్వహించ డానికి ప్రభుత్వం ఆడదాం ఆంధ్ర కార్యక్రమాన్ని చేపడుతుందని నైపుణ్యం గల వారిని గుర్తించడానికి ఇక్కడ క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, మండల ఉపాధ్యక్షుడు సమరసింహారెడ్డి, ఉప సర్పంచి రాజారెడ్డి, జె సి ఎస్ మండల కన్వీనర్ లక్ష్మీనారాయ ణ, ఎంపీటీసీ శంకర్ నాయుడు, సర్పంచులు వెంకటనారాయణ రెడ్డి , గడ్డం కళ్యాణి ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటాద్రి నాయుడు, పంచాయతీ కార్యదర్శులు ,ఇతరులు పాల్గొన్నారు

కరువు ప్రాంతంగా ప్రకటించే వరకు పోరాటం

విశాలాంధ్ర - కమలాపురం : నియోజక వర్గం కేంద్ర పరిధిలోని వీరపునాయునిపల్లె మండలం పరిధిలోని రైతులు శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు. అనేక దశాబ్దాలుగా కరువు పీడిత ప్రాంతంగా అతివృష్టి అనావృష్టి లాంటి అనేక ప్రకృతి వైపరీత్యాలకు లోనై ఇబ్బందులు పడుతున్న కమలాపురం ప్రాంతాన్ని శాశ్వత కరువు ప్రాంతంగా ప్రకటించే వరకు పోరాటం చేసి రైతన్నలకు అండగా నిలుద్దామని కమలా పురం నియోజకవర్గ ప్రజానాయకుడు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి, తెలుగు నాడు ప్రజాసేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ అన్నారు. వీరపునాయునిపల్లె మండల కేంద్రంలో రైతులతో కలిసి వీరపు నాయినపల్లె సెంటర్ నుండి తహసిల్దార్ కార్యాల యం వరకు శాంతియుతంగా రైతులచే ప్రదర్శన ర్యాలీ నిర్వహించి తహసిల్దార్ కార్యాలయం ఎదుట శాంతియుత నిరసన తెలిపారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో తక్షణం కరువు మండలంగా ప్రకటించాలని వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ కడప జిల్లాలో కరువు ప్రాంతానికి నిదర్శనగా నిలిచిన కమలాపురం నియోజకవర్గాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కరువు మండలాల జాబితాలో చేర్చకపోవడం కమలాపురం నియోజకవర్గ రైతాంగానికి ద్రోహం చేసినట్లేనని ఆయన మండిపడ్డారు. పక్కనే ఉన్న అనంతపురం, అన్నమయ్య జిల్లాల్లో కరువు ప్రాంతాలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం కడప జిల్లాలోని కమలాపురం ప్రాంతాన్ని కరువు ప్రాంతంగా ఎందుకు గుర్తించలేకపోయిందని ప్రశ్నించారు. కిందిస్థాయి అధికారులు ఇచ్చే తప్పుడు లెక్కల సమాచారంతో నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించకపోవడం శోచనీయమన్నా రు. రాష్ట్ర ప్రభుత్వం కరువు ప్రాంతంగా కమలాపురం నియోజకవర్గాన్ని గుర్తించకుండా పక్కన పెట్టినప్పటికీ నాయకులు ఎవరు నోరు మెదపకపోవడం విచారకర మన్నారు. కమలాపు రం ప్రాంతం కంటే అనంతపురం, అన్నమయ్య జిల్లాలో వర్షపాతం ఎక్కువగానే కురిసినప్పటికీ అక్కడి నాయకులకు రైతుల పట్ల శ్రద్ధ ఉండ డంతో వారి ప్రమేయంతో కరువు ప్రాంతంగా ప్రకటింప చేసుకున్నా రన్నారు. కరువు ప్రాంత మండలాలను పరిశీలిస్తే పూర్తిస్థాయిలో నీటిపారుదల సౌకర్యం ఉన్న మండలాలను సైతం కరువు మండలాలుగా ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం పూర్తి ఎడారి ప్రాంతంగా ఉన్న కమలాపురం నియోజకవర్గంలోని వీరపు నాయుని పల్లె, పెండ్లిమర్రి, కమలాపు రం, వల్లూరు మండ లాలను కరువు మండ లాలుగా గుర్తించకపోవడం రైతాంగానికి తీవ్ర అన్యాయం చేసినట్లేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కమలాపురం నియోజకవర్గ రైతుల పట్ల అవలంబించిన తీరును ప్రశ్నించక పోవడం కూడా రైతాంగానికి తీరని అన్యాయం చేసినట్లేనన్నారు. వీరపునాయునిపల్లె మండలంలో నిర్మించిన సర్వరాయసాగర్ ప్రాజెక్టు నీరు రైతులకు అందకపోవడం దురదృష్టకరమని, రైతు పొలాలను గుండా కాలువలను తవ్వి ఇతర ప్రాంతాలకు నీటిని తరలించడం దుర్మార్గం అన్నారు. సర్వరాయసాగర్ వీరపునాయునిపల్లె మండల రైతులది ఈ నీటిని ఇతర ప్రాంతాలకు తరలిస్తే సహించేది లేదని హెచ్చరించారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి వీరపునాయునిపల్లె మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు అభిమానులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే చంద్రబాబు ధ్యేయం

మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: ప్రజా సంక్షేమమే చంద్రబాబు ధ్యేయం అని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పే ర్కొన్నారు. తెలుగు దేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన బాబు ష్యూరిటీ - భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పరిధిలోని 19వ వార్డు అలీబేగ్ వీధి, దస్తగిరి పేట వీధుల్లో మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పాల్గొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ అధ్యక్షు లు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ సంక్షేమ పథకాల యొక్క ముందస్తు మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబు ను ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు. మహాశక్తి పథకం ద్వారా మహిళలను ఆర్థికంగా ఆదుకుంటారని, తల్లికి వందనం కింద బిడ్డలను చదివిం చడం కోసం ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి రూ. 15వేలు తల్లి అకౌం ట్ జమ చేస్తారని, ఆడ బిడ్డ నిధి ద్వారా 18సంవ త్సరాలు పైబడి 60సంవత్స రాలు లోపు ఉన్న మహిళలకు నెలకు రూ.15వేలు, మహిళ లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, గ్యాస్ సిలిండర్ లను సంవత్సరానికి 3ఉచితంగా అందిస్తారని, రైతులకు సంవత్సరానికి రూ.20వేలు, నిరుద్యోగ యువతకు నెలకు రూ.3వేలు ఆర్థిక సహాయం చేస్తామని వివరించారు. రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబును గెలిపింజి ముఖ్య మంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి, సిద్ధారెడ్డి, నాగమునిరెడ్డి, బచ్చల ప్రతాప్, గురివిరెడ్డితో పాటు టీడీపీ నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

అయ్యప్ప మాలధారణం నియమాల తోరణం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర–లక్కిరెడ్డిపల్లి: అయ్యప్ప మాలధారణం నియమాల తోరణమని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి ఎంపిపి మది ద్రేవుల సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో లక్కిరెడ్డిపల్లెలో ని వారి స్వగృహంలో ఘనంగా జరిగిన అయ్యప్ప స్వామి అంబలం పూజలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు గావించారు. అంబలం పూజ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 18 మెట్ల మండపం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. అయ్యప్ప మాలధారణ స్వాములు, గురుస్వాముల భక్తి పాటలతో ఈ ప్రాంతం పులకరించింది. పూజ అనంతరం సుదర్శన్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున భిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష ఆరోగ్య రక్ష అని అన్నారు. చిన్నా పెద్ద అని తేడా లేకుండా ప్రతి వ్యక్తిని దైవ స్వరూపంగా భావించడమే దీక్ష పర మార్థమన్నారు. ఆధ్యాత్మిక చింతన పెరగడమే కాకుండా దురలవాట్లకు దూరమై సంపూర్ణ ఆరోగ్యం క్రమశిక్షణతో కూడినజీవన విధానం , ధార్మిక భావాలు అలవడు తున్నాయన్నారు. కార్తీక మాసంచాలా విశిష్టమైన దని, నియోజకవర్గంలో కార్తీక మాస శోభ సంతరించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. మాజీ ఎంపిపి అంపాబత్తిన రెడ్డెయ్య,వైస్ ఎంపిపి సుబ్బరాయుడు, సర్పంచులు వెంకట నారాయణరెడ్డి , జనార్దన్ రెడ్డి, ఎంపిటిసి లు లక్ష్మీ నారాయణ,జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

బెడ్‌షీట్లు పంపిణీ

విశాలాంధ్ర–రాయచోటిటౌన్: స్థానిక కం సల వీధిలో టుడే ప్యాషన్ నందు 210 మంది బిచ్చగాళ్లకు బెడ్ షీట్లు పంపిణీ చేయడం జరిగినదని వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ పివిఎస్ హరినాథ రెడ్డి తెలియజేశారు. అనంతరం దాత లయన్ కె విజయకుమార్ మాట్లాడుతూ రాబోయే రోజులలో చలికాలం అయినందువలన పేదలకు నా వంతుగా నేను బెడ్ షీట్లు పంపిణీ చేయడం జరిగిన దని రాబోయే రోజులలో కూడా ఇలాంటి కార్యక్రమాలు చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్ జి రామ్ మోహన్ రెడ్డి, లయన్ కిషోర్, పాల్గొన్నారు.

పేరుమార్చుకోబడినది

వల్లిమి అభిషి టు వల్లిమి అభిషై పేరుమార్చుకోబడినది. తల్లి: వల్లిమి ప్రశాంతి, తండ్రి: వల్లిమి రమేష్, ఇంటి నెం: 3-181, అరవపల్లి, నాగిరెడ్డి పల్లి పంచాయితీ, నందలూరు మండలం, అన్నమయ్య జిల్లా. పిన్ కోడ్. 516 150, ఆంధ్రప్రదేశ్.

ఫోన్ నెం: 88858 10117

పేరుమార్పు

నా పేరు కడప కమల్ బీ, ఆధార్ నెం. 772492747827, 51 సంలు, భర్త కడప. పక్రుద్దీన్, కులం దూదేకుల, రాచపల్లె గ్రామం, ఒంటిమిట్ట మండలం, వైయస్సార్ కడప జిల్లా. నా యొక్క పాస్‌పోర్ట్‌లో నా పేరు షేక్. కమల్ బి భర్త కడప. పక్రుద్దీన్ అని పేర్కొనబడింది. నిజానికి నా పేరు "కడప కమల్ బీ" మరియు నా యొక్క ఆధార్ కార్డ్, రైస్ కార్డ్ మరియు ఇతర సంబంధిత పత్రాలలో అదే పేర్కొనబడింది. కాబట్టి నా పేరు "కడప. కమల్ బీ". షేక్. కమల్ బి కాదు. నోటరీ బి. రాందాస్, బి.ఏ ఎల్.ఎల్.బి, ఒంటిమిట్ట గ్రామము & మండలం, వైయస్సార్ కడప జిల్లా. తేదీ 07.12.2023.

జగనన్న కాలనీల పూర్తికి సమన్వయంతో కృషి చేయాలి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలానికి ఇచ్చిన టార్గెట్ పూర్తి చేయడానికి ఇంజినీరింగ్ అసిస్టెంట్లు కృషి చేయాలని ఎంపిడిఓ జాషువా, హౌసింగ్ ఎఇ కల మల మురళీకృష్ణ ఆదేశించారు.గురువారం ఎంపిడిఓ కార్యాల యంపైన సమావేశం హాలులో ఏర్పాటు చేసిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1 డిసెంబర్ 2023 నుండి 31 జనవరి 2024 లోపు రెండు నెలల్లో కోడూరు మండలం టార్గెట్ 558 ఇండ్లు పూర్తి చేయాలన్నారు. సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయిలో జగనన్న కాలనీల వద్దకు వెళ్ళి ఎందువలన ఆగిపోయాయని లబ్ద దారులతో మాట్లాడి ఏది అవసరమో ఆ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు. రెడ్డివారిపల్లి, ఉల్లగట్టుపోడు వైయస్సార్ కాలనీ, కె.బుడుగుంటపల్లి, శెట్టిగుంట, మాధవరంపోడు బిల్లుపాటిపల్లి, రామయ్యపాలెం, నారాయణరాజు పోడు తదితర ప్రాంతాల్లో జగనన్న కాలనీలు ఉన్నాయన్నారు. అన్ని కాలనీలకు వెళ్లి లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించి ఇండ్లు పూర్తికి కృషి చేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ను ఆదేశించారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి పూజ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలికకు చెందిన ప్రముఖ వ్యాపార వేత్త ట్రాన్స్‌పోర్టు అధినేత కల్లూరు గంగాధర్‌రెడ్డి (కెఆర్) ఆధ్వర్యంలో గురువారం శ్రీ అయ్యప్పస్వామి పూజ భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. కడప రోడ్డు సాయినగర్‌లోని తన స్వగృహంలో గంగాధర్‌రెడ్డి ఈ పూజను ఏర్పాటు చేశారు. అయ్యప్పస్వామి మాలధారులు ఆలపించిన భక్తిగీతాలు భక్తులను మంత్రముగ్దులను చేశాయి. గంగాధర్‌రెడ్డి అయ్యప్పస్వాములకు రుచికరమైన భిక్షను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గంగాధర్‌రెడ్డి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, హితులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కులగణ సర్వేకు సహకరించండి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల పురపాలిక పరిధిలో చేపట్టనున్న కుల గణ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్ కోరారు. పురపాలిక కార్యాలయంలోని చైర్మన్ ఛాంబరు లో గురువారం చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. కౌన్సిలర్లు, కుల, మతపెద్దలు పాల్గొన్నారు. చైర్మన్ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ప్రతి ఇంటి వద్దకు వస్తారని వీరికి ప్రతి ఒక్క రూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో కోఆప్షన్ సభ్యులు సూర్యనారాయణరెడ్డి, మున్సిపల్ ఆర్ఓ గంగిరెడ్డి పాల్గొన్నారు.

వరి పంటను పరిశీలించిన వ్యవసాయ శాఖ సిబ్బంది

విశాలాంధ్ర -కడప : కడప మండలము నందు గురువారం నాడు కడప మండలంలోని పాలెంపల్లె గ్రామం యందు వరి పంటను జిల్లా వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్ర వేత్తలైన డాక్టర్ జాన్సన్, డాక్టర్ కె.సునీల్ పరిశీలించినారు. తుఫాను వలన నేలకు ఒరిగిన వరి పంటను పరిశీలించడం జరిగింది. వారు మాట్లాడుతూ వరిలో నల్ల గింజలు ఏర్పడకుండా ప్రొపికొనజల్ అనే మందును 1 మిల్లీలీటర్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి.అదేవిధంగా 5% ఉప్పు ద్రావణము (5 గ్రాముల ఉప్పు లీటర్ నీటికి కలిపి) ఎకరమునకు 200 లీటర్ల ద్రావణమును పిచికారి చేసుకున్నట్లయితే గింజలు నలుపు రంగు కు మారకుం డా ఉంటాయని తెలియజేసినా రు. అదేవిధంగా వరి వెన్ను దశ మరియు పిలకవేసే దశలో ఉన్న పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టి చీడపీడల నుంచి కాపాడు కోవాలని తెలియ జేసినారు. ఈ కార్యక్రమంలో మండల మండల వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ రెడ్డి, పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధికి మరోసారి అవకాశం

విశాలాంధ్ర-రాజంపేట :రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్య మంత్రి చేసుకోవాలని, ఆయన కు మరోమారు అవకాశం ఇవ్వాలని ఊటుకూరు ఎంపీటీసీ నాగ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం పంచాయతీ కార్యదర్శి వెంకట శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఊటూరు సచివాలయం నందు " రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి "అనే కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీటీసీ శేఖర్ రెడ్డి పాల్గొని సమావేశంలో ప్రసంగిస్తూ సచివాలయం, వాలంటీర్ల వ్యవస్థను తీసుకువచ్చి రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దారని అన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి వారి గడప వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, ఈ ఘనత కేవలం వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని తెలిపారు. కుల, మత, వర్గ, లింగ, రాజకీయ విపక్ష లేకుండా వైసిపి ప్రభుత్వం ప్రతి ఒక్కరిని సమానంగా ఆదరిస్తుందని అన్నారు. సంక్షేమ పథకా లు కొనసాగాలన్నా, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా వైయస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావలసిన ఆవశ్యకత ఉందని తెలిపారు. అనంతరం సంక్షేమ పథకాల పుస్తకాలను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ కన్వీనర్ మందరం గంగిరెడ్డి, ఊటుకూరు ఎంపీటీసీ 2 శ్రీనివాస రాజు, సర్పంచ్ పల్లెపాగు ఈశ్వరయ్య, సచివాలయ కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, వైసిపి నాయకులు సుబ్బరాయుడు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

జాతీయస్థాయి తేక్వాండోలో సత్తా చాటిన కడప జిల్లా క్రీడాకారులు

విశాలాంధ్ర- పోరుమామిళ్ల రూరల్ : డిసెంబర్ 1వ తేదీ నుండి 3వ తేదీ వరకు ఉత్తరా ఖండ్ రాష్ట్రం డెహ్రాడూన్ లో జరిగిన సబ్ జూనియర్ మరియు కాడెట్ జాతీయ స్థాయి తేక్వాండో పోటీలలో కడప జిల్లా పోరుమామిల్లా నుండి మాస్టర్ నాయబ్ రసూల్ గారి విద్యార్థులు 4 క్రీడాకారులు పాల్గొని సబ్ జూనియర్ అండర్ 21 కేటగిరీలో నదీష్ బంగారు పతకం, కాడేట్ అండర్ 33 కేటగిరీలో అబూబకర్ కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు, ఈ పోటీలలో అన్ని రాష్ట్రాలనుండి 650 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. గెలు పొందిన క్రీడాకారులను తేక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జనరల్ సెక్రెటరీ శ్రీ ప్రభాత్ కుమార్ శర్మ మరియు తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రెటరీ శ్రీ శ్రీహరి గారు అభినం దనలు తెలిపారు. ఈ శుభసందర్భముగా కడప జిల్లా తేక్వాండో ప్రెసిడెంట్ శ్రీ బి. శివ శంకర్ రెడ్డి మరియు జిల్లా సెక్రెటరీ శ్రీ నాయబ్ రసూల్ గారు హర్షం వ్యక్తం చేశారు, ఈ టోర్నీలో సుభాష్ కోచ్ గా వ్యవహరించారు.

పంటలను పరిశీలించిన అధికారులు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని గ్రామాలవారీగా తుఫానుకు దెబ్బ తిన్న వరి పంటలు, మొక్కజొన్న అధికంగా వరి పంట దెబ్బతిన్న డి.నేలటూరు, రేకులకుంట పంచాయతీ, అగ్రహారం, తోట్లపల్లె పంచాయతీ, పాపిరెడ్డిపల్లె పలు పంచాయతీలలో అధికంగా పంట నష్టం జరిగిందని మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్‌కుమార్ జిల్లా అధికారుల ఆదే శాల మేరకు గ్రామాలలో పర్యటించి ప్రస్తుతం వరి పంట 295ఎకరాలు. మొక్కజొన్న 160 ఎకరాలలో పంట నష్టం జరిగిందని అన్నారు. దెబ్బతిన్న పంటలను పరిశీలన చేసి నివేదికను జిల్లా అధికారులకు పంపిస్తామని, నష్ట పరిహారానికి ప్రభుత్వం నివేదిక వస్తుందని వారు తెలిపారు. కార్యక్రమంలో సచివాల యం వ్యవసాయ అసిస్టెంట్ ఈఓలు, పాల్గొన్నారు.

చెన్నై ఎంజీఆర్ మాల్ ను ప్రారంభించిన సినీ తార అనసూయ

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేటలో సినీ తార అనసూయ భరద్వాజ్ సం దడి చేశారు. గురువారం సినీ తార అనసూయ చేతుల మీదుగా రాజం పేట పాత బస్టాండు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన చెన్నై ఎంజీఆర్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జున రెడ్డి, జడ్పీ చైర్మన్ ఆకే పాటి అమర్నాథరెడ్డి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జి బత్యాల చెంగల్ రాయుడు టిడిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు, రాజంపేట మున్సిపల్ చైర్మన్ పోల శ్రీనివాసులు రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, మున్సిపల్ కమిషనర్ జనార్దన్ రెడ్డి లతోపాటు పలువురు వైసిపి టిడిపి నాయకులు హాజరయ్యారు. అన్నమయ్య జిల్లా రాజంపేట పట్టణం సినీ తార అనసూయ వేసిన పంచులతో, డ్యాన్స్ లతో మెరిసిపోయింది. ఆ విషయాన్ని చూసేందుకు రాజం పేట చుట్టుపక్కల ప్రాంతాల నుంచి యువత పెద్ద ఎత్తున హాజరయ్యారు. రాజంపేట పట్టణంలో ఎంజి ఆర్ షాపింగ్ మాల్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందని అనసూయ తెలి పారు. ప్రతి ఒక్కరు ఎంజీఆర్ షాపింగ్ మాల్ కు విచ్చేసి తమకి ఇష్ట మైన దుస్తులను సరస మైన ధరలతో కొనుగోలు చేయవచ్చు నని అన్నారు. మధ్యతరగతి కుటుంబా నికి సరసమైన ధరలో నాణ్యమైన దుస్తులను అందజే యడమే తమ లక్ష్యమని ఎంజీఆర్ మాల్ అధినేత ఎం గిరిధర్ తెలిపారు. వస్త్ర ప్రపంచంలో సుదీర్ఘ అనుభవంతో తిరుపతి ,చిత్తూర్ రాయచోటిలతోపాటు ఇప్పుడు రాజంపేటలో మరో అద్భుతమైన షోరూంను ప్రారంభిస్తున్నామని చెప్పారు. మా షాపింగ్ మాల్ లో కుటుంబం కోసం అత్యుత్తమ అంతర్జాతీయ ఫ్యాషన్ స్టైల్ ,అరుదైన డిజైన్లతో ఇంటిల్లిపాదికి అవసరమైన దుస్తులు లభిస్తాయని చెప్పారు .ఎంజీఆర్ మాల్ లో నాణ్యత విస్తారమైన రేంజిని కాంపిటీటివ్ ధరలను వాగ్దానం చేస్తుందని చెప్పారు. అపరిమితమైన కలెక్షన్స్ అద్భుతమైన మోడ ల్స్ అత్యంత అందుబాటులో ధరలతో అన్ని రకాల దుస్తులు లభిస్తాయని కావున రాజంపేట ప్రాంత ప్రజ లు ఈ అవకాశాన్ని చక్కగా సద్వినియోగం చేసుకో వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజీఆర్ షాపిం గ్ మాల్ సభ్యులు సిరాజ్ ,కిరణ్, హరీష్ లతోపాటు షాపింగ్ మాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సేవలో రైట్ హ్యాండ్ చారిటబుల్ ట్రస్ట్

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : కలసపాడు మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన నాగమణి అనే మహిళ కు పోరుమామిల్లలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ నందు ఆపరేషన్ నిమిత్తమై హాస్పిటల్లో చేరగా హాస్పిటల్ వైద్య సిబ్బంది ఓ పాజిటివ్ రక్తం ఏర్పాటు చేసుకోవాల్సిం దిగా తెలుపగా పేషెంట్ తాలూకా బంధు మిత్రులు రక్తం కోసం, ప్రభుత్వ ఆసుపత్రి లోని రక్త నిధి కేంద్రం మరియు స్నేహి తులను అడిగే ప్రయత్నం చేయగా ఎక్కడ దొరకని చివరి క్షణాల్లో రైట్ హ్యాండ్ చారిటబుల్ ట్రస్ట్ ను ఆశ్రయిం చగా ట్రస్ట్ వ్యవస్థాపకులు నాయబ్ రసూల్ స్పందించి పోరుమామిళ్ల పట్టణా నికి చెందిన షేక్ అస్లాంచే ఓ పాజిటివ్ రక్తం అత్యవసరంగా రక్త దానం చేపిం చారు.ఈ సందర్భంగా సంస్థ ఫౌండర్ రసూల్ ప్రసాద్ లు అడిగిన వెంటనే , రక్త దానం చేసినదుకు అభినందించారు. రక్త దానం చేయాలని ఉత్సాహవంతులు దయచేసి స్వచ్ఛంద సేవకులు మాలాంటి స్వచ్ఛంద సేవా సంస్థలకు చేయూతనిచ్చి అత్యవసర పరిస్థితిలో రక్తమందక కొట్టుమిట్టాడుతు న్న రోగుల ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు. ఎవరికైనా అత్యవసరంగా రక్తం కావాలనుకుంటే 8125991900, వాట్సప్‌నంబర్‌కి మెసేజ్ చేయాలన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

విశాలాంధ్ర-కడప రూరల్: సింహాద్రిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సెక్యూరిటీ సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ సదస్సులో ఎస్ఐ రోషన్ విద్యార్థులకు మొబైల్ వాడకం, ర్యాగింగ్ తదితర అంశాలపై వివరించారు. దిశ యాప్ గురించి ఆయన విద్యార్థులకు విశదీకరించారు. కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయుడు, పాల్గొన్నారు.

వరి పంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు

విశాలాంధ్ర-కడప రూరల్: తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న వరి పంటను శాస్త్రవేత్తలు గురువారం పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. వల్లూరు మండల పరిధిలోని ఇసుకపల్లి గ్రామంలో అగ్రికల్చర్ రీసెర్చ్ సెంటర్ సైంటిస్టులు జాన్సన్, సునీల్ కుమార్ వరి పంటను పరిశీలించి కోతకు వచ్చిన వరి పంటకు, నెలకు ఒరిగిన వరి పైరు మీద ఐదు శాతం ఉప్పు ద్రావణం పిచికారి చేసుకుంటే ఈ వాతావరణంలో వరి ధాన్యం పై మొలక రాకుండా ఉంటుందని సూచించారు. అలాగే వరికుప్పలో కూడా 20 కేజీల ఉప్పు వేసుకుంటే వరి ధాన్యాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని సాయి జ్యోతి , సహాయకురాలు సురేఖ ,

తుఫానుతో వంద ఎకరాల్లో పంట నష్టం

విశాలాంధ్ర-నందలూరు :: ఇటీవల సంభవించిన మిగ్‌జాం తుఫానుతో మండలంలో దాదాపు వంద ఎకరాలు పంట నష్టం వాటిల్లినట్టు అగ్రికల్చరల్ ఏవో మల్లిఖార్జున తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీగా వీచిన గాలులకు మండలంలోని పాటూరు పంచాయితీ నందు 90 ఎకరాలు వరి పంట, నాగిరెడ్డిపల్లె నందు పది ఎకరాల వరి పంట, నందలూరు పంచాయితీ నందు పదహైదు ఎకరాల మినుముల పంటలకు నష్టపోయాయని అన్నారు. రైతుల పంటలకు నష్టపరిహారం కోసం ఉన్నతాధికారులకు సమాచారాన్ని అందజేశామని, అనుమతులు రాగానే రైతులకు నష్ట పరిహారం చెల్లిస్తామన్నారు. అలాగే చింతకాయలపల్లె నందు ఓ పాత గోడ కూలిపోయిందని, ఒక గేదె మరణించినట్లు మండల తాహసీల్దారు సత్యానందం తెలిపారు.

వినియోగదారుడా మేలుకో

విశాలాంధ్ర - వీరబల్లి: ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూరిభా గురుకుల పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వినియోగదారుల సంఘము నాయకులు మేకల దర్బార్, విఆర్డీ ఎస్ సురేంద్రరెడ్డి మాట్లాడుతూ వినియోగదారుడు కొన్నవస్తువు నాణ్యత నిర్దేశించబడిన శ్రేణి కంటే తక్కువగా ఉంటే దానివల్ల కలిగే ఆర్థిక ఇతర నష్టాలను ఆ వస్తువును తయారుచేసిన సంస్థ భరించాల్సి ఉంటుంది అన్నారు. విద్యార్థుల కు ప్లాస్టిక్ నివారణ, పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తుమ్మల రమేష్, చలమా రెడ్డి,హెడ్ మాస్టర్ గంగాదేవి, కుమార్, రాజశేఖర్ ,కస్తూరిభా సిబ్బంది కుసుమ, సుండుపల్లి మండల సెక్రెటరీ కరీముల్లా మరియు రాజంపేట ఇంచార్జ్ మరియు వీరబల్లి మండలం ఇంచార్జ్ మరియు హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ఫాజిల్ మరియు లేబర్ అధ్యక్షులు రాజా ఈ సదస్సులో పాల్గొనడం జరిగింది.

మునగ నర్సరీ మొక్కలు పంపిణీ

విశాలాంధ్ర - కమలాపురం : మండల పరిధిలోని దేవరాజుపల్లి పంచాయితీలో రైతు నరసింహ రెడ్డి పొలము లో మహాత్మాగాంధీ జాతీయగ్రామీణ ఉపాధిహామీ పథకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాజిల్లా నీటియాజమాన్యా సంస్థ పథక సంచాలకులు యదు భూషణ్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయగ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా మునగ నర్సరీ మొక్కలు పంపిణీ లో 5000మొక్కలను పెంచడం జరిగినది.. మునగ నందు చాలా పౌష్టికాహారము ఆకుల రూపములో, కాయలరూపములో లభిస్తుంది అని కావున ప్రతిఒక్కరు తమ పొలాలలో, ఇంటిపెరటి నందు నాటుకోవాలని చెప్పారు. .మొక్కలనుకూడా పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారిని జ్యోతి ఏపీడీ సోమశేఖరరెడ్డి, ఐకేపీఏరియా కోఆర్డినేటర్ రఘునాథరెడ్డి, సర్పంచ్, ఎంపిటీసీ సభ్యులు, పంచాయతీ సెక్రటరీ ఐకెపి, ఉపాధి పథకం సిబ్బంది రైతులు,కూలీలు, డ్వాక్రా సభ్యులు పాల్గొన్నారు.

జనసేన, టీడీపీ కలయికతో రాష్ట్రాభివృద్ధి

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : జనసేన, తెలుగు దేశం పార్టీ కలయికతో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధిస్తుందని రాష్ట్రాభివృద్ధి ముందుకు పోతుందని రాజంపేట నియోజకవర్గ అసెంబ్లీ నాయకులు వెల్లటూరు శ్రీనివాసులు రాజు అన్నారు. గురువారం ఆయన బైక్ ర్యాలీగా సిద్దవటం మండలం నుంచి ఒంటిమిట్ట మండలానికి పోతుండగా ఒంటిమిట్ట మండల జనసేన నాయకులు కట్టా మల్లి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు, 70 స్కూటర్లతో ఆయనకు ఘనస్వాగతం పలికారు. శ్రీనివాసులు రాజుకు ఒంటిమిట్ట మహిళలు పెద్దఎత్తున కర్పూర హారతులు, గజమాలలతో పూలవర్షం కురిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్‌కల్యాణ్ నీతినిజాయితీ గల వ్యక్తి అని రాజకీయ విలువలు గల వ్యక్తి అని కష్టపడే లక్షణాలు ఉన్న వ్యక్తి అని ఇతని నాయకత్వంలో పనిచేస్తే మన మనుగడ బాగుంటుం దని పవన్‌కల్యాణ్ నాయ కత్వం వర్ధిల్లాలంటూ శ్రీనివా సులు రాజు అన్నారు. పవన్ కల్యాణ్ 2019లో ఓడి పోయినా పక్కకు పోలేదని తన జనసేన నాయకులకు ఎలాంటి ఇబ్బందులు జరిగినా తక్షణే సమస్యను పరిష్కరిస్తున్నా రని అలాగే రాజంపేట నియోజకవర్గంలో జనసేన కార్యకర్తలకు, తెలుగుదేశం కార్యకర్తలకు ఎలాంటి అన్యాయం జరిగి నా మాకు తెలిపితే తక్షణం వారి సమస్యను పరిష్కా రం చేస్తామని ఆయన సభాముఖంగా తెలిపారు. ఒంటిమిట్ట మండలంలో ఈ జనసంద్రం చూస్తుంటే పవన్‌కల్యాణ్, చంద్రబాబు నాయకత్వం ఎప్పుడు ఎన్నికలు జరిగినా 175 వైనాట్ అనే విధంగా ఉందని ఆయన జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండలంలోని జనసేన నాయకులు కట్టా మల్లి, గూడ్సు వంశీ, రవి, వెంకటసుబ్బయ్య, శ్రీరాములు, చలపతి, వెంకటసుబ్బయ్య, రమణ, రాజు, వెంకట సుబ్బమ్మ, రమణమ్మ, రోజా, చిన్ని, వెంకటసుబ్బమ్మ, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

ఎల్లటూరుకి ఘనంగా స్వాగతం పలికిన జనసైనిక ప్రజలు

విశాలాంధ్ర-నందలూరు :: రాష్ట్రంలో కొనసాగు తున్న అరాచక అవినీతి పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని రాజంపేట నియోజకవర్గం జనసేన నేత ఎల్లటూరు శ్రీనివాసరాజు అన్నారు. జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీలో చేరి గురువారం రాజంపేట నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా నియోజక వర్గ ప్రజలతోపాటు జనసైనికులు ఘనంగా ఆహ్వానం పలికారు. సిద్ధవటం ఒంటిమిట్ట నందలూరు రాజంపేట నాలుగు మండలాల్లోని ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. ఆయన రాక సందర్భంగా ప్రధాన కూడళ్లలో పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి మంగళ వాయిద్యాలతో, కర్పూర హారతులతో కనీవిని ఎరుగని రీతిలో ఆహ్వానం పలకడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిణామాలు భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో మార్పు తథ్యమని వారు ఆశాభావం చేశారు. ప్రస్తుత వైకాపా పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొందర్లోనే తొలగిపోతాయన్నారు. ఉన్నత ఉద్యోగిగా పనిచేస్తూ ఉద్యోగానికి రాజీనామా చేసి కేవలం ప్రజలకు సేవ చేయడానికి పవన్ కళ్యాణ్ భావాలు నచ్చి జనసేన పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఆయన ఆశయాలకు, భావజాలానికి అనుగుణంగా భవిష్యత్తులో నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారమే పరమావధిగా పనిచేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. సైకో ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని, గత పాలకులు మాటలు హామీలు నీటి మూటలుగా మిగిలిపోయాయే తప్ప ఎక్కడ కనుచూపుమేరలో అభివృద్ధి కనిపించడం లేదన్నారు. అన్నమయ్య డ్యాం కొట్టుకొని పోయి ఎంతోమంది ప్రాణాలు, ఆస్తులు, పాడి సంపద కోల్పోయినప్పటికీ ఇప్పటివరకు కనీసం పునరావాసాలు కూడా ఏర్పాటు చేయలేని స్థితిలో ప్రస్తుత పాలకులు ఉన్నారన్నారు. భవిష్యత్తులో అవకాశం కల్పిస్తే ఎమ్మెల్యేగా పోటీ చేస్తారని మీ అందరి దీవెనలు నామీద మెండుగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

యథేచ్ఛగా భూకబ్జాలు .. పట్టని రెవిన్యూ యంత్రాంగం

విశాలాంధ్ర-బద్వేల్ : బద్వేల్ పట్టణంలో అబ్బు సాయిపేటకు వెళ్లే దారికి ఎదురుగా సర్వేనెంబర్ 1554 లో కల్వర్టుమరియు రాస్తాపట్టపగులే భూ కబ్జాకు పాల్పడి అక్రమ కట్టాలు కట్టుకున్న రెవిన్యూ యంత్రాంగం కళ్ళు మూసుకుని వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యవర్గ సభ్యులు వి వీరశేఖర్ డిమాండ్ చేశారు గురువారం సిపిఐ నాయకులు జరుగుతున్న భూకబ్జాపై బద్వేల్ తాసిల్దార్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ మధ్యకాలంలో బద్వేల్ పట్టణంలో చెన్నంపల్లి గ్రామ పొలంమరియు గోపవరం మండలం లో ఏదేచ్ఛగా భూ కబ్జాలు జరుగుతున్నా ఎలాంటి చర్యలు తీసుకోలేకపోవడం రెవెన్యూ యంత్రాంగా వైఫల్యం అని వారు ఆవేదన వ్యక్తం చేశారు మరియు భూకబ్జాదారులకు అడ్డుకట్ట వేశామని చెబుతున్న రెవెన్యూ యంత్రాంగం ఈరోజు భూకబ్జాదారులకు వంత పాడడం ఎంతవరకు సమంజసం అని వారు అన్నారు అంతేకాకుండా ఈరోజు భూ కబ్జాదారుల పట్ల రెవెన్యూ యంత్రాం గం వైఖరి ఏ విధంగా ఉందంటే కంచేసేను మేసే విధంగా ఉందని ఈ విధానాన్ని చూస్తుంటే సిగ్గుచేటని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే స్థలానికి సంబంధించి గతంలో పనిచేసినటువంటి ఇద్దరు తాసిల్దారులు మల్లికార్జున్ రెడ్డి, రమణారెడ్డి ఇది నిజంగా అక్రమ కట్టడాలే అని ఆ అక్రమ కట్టడాలను అప్పటికప్పుడు జెసిబి లతో తొలగించిన వైనం బద్వేల్ ప్రజానీకానికి మొత్తానికి తెలుసు అయినప్పటికీ ఈ రోజున ఎలాంటి ఉత్తరువులతో భూకబ్జాదారుడు కడుతున్నారో బద్వేల్ ప్రజానీకానికి మరియు ప్రజా సంఘాలకు మరియు పార్టీలకు రెవెన్యూ యంత్రాంగం జవాబు చెప్పాల్సిన అవసరం ఉందని వారు అన్నారు చెప్పలేని పక్షంలో రెవిన్యూ అధికారులపై భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా సమితి సంప్రదించి ఈ భూకబ్జాలకు అడ్డుకట్టే వేసే విధంగా ముందుకు వెళతామని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి చంద్రమోహన్ రాజు, పట్టణ కార్యదర్శి బాలు ఏరియా కార్యవర్గ సభ్యులు పివి రమణ, పడిగే వెంకటరమణ జివిల్ నరసింహ పెంచలయ్య, సంజీవ్ నాగసుబ్బయ్య పాల్గొన్నారు.

ఆటోనగర్‌లో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర శివారులోని మూడవ డివిజన్ ఆటోనగర్‌లో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ అనే కార్యక్రమం పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస్ రెడ్డి గురువారం నిర్వహించారు. ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ అనే కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేసి అనంతరం వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం పైన వ్యతిరేకత పెరిగిపోయిం దన్నారు. చంద్రబాబు నాయుడును గెలిపించేందుకు ఎదురు చూస్తున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు నాయుడు తోనే సాధ్యం అన్నారు. వైసిపి ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే పరిస్థితి లో లేరన్నారు. ప్రజలు ఎన్నికలు ఎప్పుడెప్పుడు వస్తాయని ఎదురు చూస్తున్నారు. కడప నగరం మొత్తం రోడ్లు డ్రైనేజీ అస్తవ్యస్తంగా మారిపోయిందన్నారు.ప్రజల సమస్యలను స్థానిక ఎమ్మెల్యే గాలికి వదిలేశాడన్నారు. నామ్ కే వాస్తే డిప్యూటీ సీఎం పదవి అన్నారు.నగరంలో ఎక్కడికి వెళ్లినా కూడా తెలుగుదేశం పార్టీకి ప్రజలు నిరాజనులు పలుకుతున్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలన్నారు.

అంధత్వ నివారణ కోసం అవగాహన కల్పించాలి: డాక్టర్ సునీత

విశాలాంధ్ర-కడప రూరల్: పులివెందుల అంధత్వ నివారణ కోసం ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ సునీత పేర్కొన్నారు. పులివెందుల పట్టణం లోని స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం ని గురువారం వైయస్ఆర్ కడప జిల్లా అంధత్వ నివారణ సంస్థ అధికారిణి డాక్టర్ సునీత నేత్ర సేకరణ కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవీంద్ర రెడ్డి తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సునీత నేత్ర సేకరణ కేంద్రం నుండి సేకరిస్తున్న కార్నియాలకు సంబంధించిన రికార్డులు పరిశీలించారు, అవగాహనా కార్యక్రమాల వివరాలు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు ను అడిగి తెలుసుకున్నారు ఆమె మాట్లాడుతూ ప్రజల్లో మరింతగా విస్తృత అవగాహనా కార్యక్రమాలు చేపట్టి అంధత్వ నివారణ కోసం కృషి చేయాలన్నారు, ప్రజల్లో నేత్రదానం పై అపోహలు తొలగింపచేసి మనిషి మరణానంతరం మట్టి లో కలిసిపోయే నేత్రాలు దానం చేసేందుకు ప్రతి కుటుంబం స్వచ్ఛందంగా ముందుకు వచ్చేలా ప్రజల్లో చైతన్యం తీసుకుని రావాలసిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. అనంతరం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జగనన్న కంటి వెలుగు కార్యక్రమం లో విద్యార్థినిలకు కంటి అద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమం లో జిల్లా అంధత్వ నివారణ సిబ్బంది సుధాకర్ రెడ్డి, నేత్ర సేకరణ టెక్నీషియన్ హరీష్, సేవాసమితి పట్టణ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, సభ్యులు రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కళాజాత

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : డీసీసీ బ్యాంక్ (కడప బ్యాంక్) ఆధ్వర్యం లో ఒంటిమిట్ట కోదండరామ స్వామి దేవాలయం సమీపంలో కళాజాత కార్యక్రమం నిర్వహించి, బ్యాంక్ వారు అందించే అపరిమిత సేవలు గురించి మండల ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యక్రమం చేయడం జరిగింది. బ్యాంక్ నందు వ్యవసాయ, వ్యవసాయేతర లోన్స్, అన్ని రకాల రిటైల్ లోన్స్, డ్వాక్రా మహిళలకు తక్కువ వడ్డీకే రుణాలు ఇస్తూ, డిపాజిట్ పైన అన్ని బ్యాంకుల కంటే ఎక్కువ వడ్డీ ఇస్తున్నామని, చిన్న పిల్లలకు పొదుపు అకౌంట్స్, చిరు వ్యాపారులకు త్వరితగతిన రుణాలు మంజూరు చేయడం జరుగుతున్నదని తెల్పినారు. మన బ్యాంక్ నందు ప్రభుత్వం అందజేయు సబ్సిడీ కొరకు ఋణాలు, పీఎంఎస్ బివై, పీఎంజెజెబీవై వంటి అన్ని సేవలను అందిస్తోందని తెల్పినారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ సుచిత్ర, ఫీల్డ్ ఆఫీసర్ రాజశేఖర్, సంఘము సీఈఓ వేణు, జనార్ధన్ పాల్గొన్నారు.

మిస్టర్ పర్ఫెక్ట్ ఎమ్మెల్యే నవాజ్ భాష

ఎమ్మెల్యే పై నిరాధార ఆరోపణలు తగవు

విశాలాంధ్ర-మదనపల్లి:ఎమ్మెల్యే నవాజ్ భాషా పై నిరాధారమైన ఆరోపణలు తగవని ఎమ్మెల్యే మిస్టర్ ఫర్ఫెక్ట్ అని వైసిపి నాయకులు మోహన్ రెడ్డి గంగుల రేట్లు అన్నారు. శుక్రవారం పుంగనూరు రోడ్ లోని లారీ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వలసపల్లి గ్రామానికి చెందిన గంగ రెడ్డి మోహన్ రెడ్డి మాట్లాడుతూ లారీ అసోసియేషన్ పేరుతో ఎమ్మెల్యే పాల్పడుతున్నట్లు నాగార్జున రెడ్డి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. లారీ అసోసియేషన్ కార్యాలయానికి రావడం వల్ల వలసపల్లి గ్రామ ప్రజలకు అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు. ఎవరో స్వార్థ ప్రయోజనాల కోసం వలసపల్లి గ్రామ ప్రజలను మనోభావాలను తాకట్టు పెట్టలేమని హెచ్చరించారు. అసోసియేషన్ కార్యాలయ విషయంలో ఎమ్మెల్యే పై అవినీతి బురద చల్లడాన్ని వలసపల్లి గ్రామ ప్రజలు గా మేము. ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమం లారీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సుధాకర్ నాయుడు కార్యదర్శి మహమ్మద్ పీర్, లారీ ఓనర్స్ పాల్గొన్నారు.

రైలు ఢీకొని విద్యార్థి దుర్మరణం

విశాలాంధ్ర-మదనపల్లి:అన్నమయ్య జిల్లా తంబాలపల్లి నియోజకవర్గంలోని కురుబలకోట రైల్వే స్టేషన్ దగ్గర రైలు ఢీకొని గురువారం ఓ విద్యార్థి దుర్మరణం చెందిన విషాదకర సంఘటన వెలుగు చూసింది. కదిరి రైల్వే ఎస్సై రహీం కథనం మేరకు.. విద్యార్థి కృపలకోట రైల్వే స్టేషన్ వద్ద రైలు రోడ్డు క్రాస్ చేస్తుండగా రైలు ఢీకొనడంతో విద్యార్థి అక్కడికక్కడే దుర్మరణం చెందాడని చెప్పారు. ఘటన సమాచారం సంకనా స్థలం వద్దకు చేరుకుని మృత దేహాన్ని పరిశీలించి మృతుడు ఎవరనేది విచారిస్తున్నామన్నారు.

వీసీకే పార్టీ కరపత్రాల విడుదల

విశాలాంధ్ర-పీలేరు: వీసీకే పార్టీ అన్నమయ్య జిల్లా ప్రతినిధుల సమావేశాన్ని డిసెంబర్ 11 వ తేదీ ఆదివారం పీలేరు పట్టణంలోని బి కే ఆర్ రెసిడెన్సినందు ఉదయం 10గంటలకు నిర్వహించబడునని వీసీకే పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి పాలకుంట శ్రీనివాసులు తెలిపారు. ఈయన నేడు కలికిరిలో స్థానిక బాస్, వీసీకే నాయకులతో కలిసి కర పత్రాలు ఆవిష్కరించారు. అనంతరం పాత్రికేయుల తో మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో అన్నమయ్య జిల్లాలో వీసీకే పార్టీ పోటీ చేయు విషయం పైన, రాష్ట్రంలో బహుజన వర్గాల ప్రజల పైన జరుగుతున్న దాడుల పై వీసీకే పార్టీ భవిష్యత్తు కార్యచరన ఈ సమావేశంలో ప్రకటించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీమ్ శివప్రసాద్ హాజరవుతారని వీరు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయ కులు ముల్లంగి కృష్ణయ్య, వంగిమల్ల గురునాథ, రెడ్డి మోహన్, మదన, తేజ, హరినాథ తదితరులు పాల్గొన్నారు.

నేడు టీడీపీ బాబుష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ ప్రచారం

విశాలాంధ్ర-పీలేరు:నేడు శుక్రవారం బాబుష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ ప్రచార కార్యక్రమం తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,పీలేరు నియోజకవర్గం అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పీలేరు టౌన్ వెలుగు ఆఫీస్ దగ్గర నుండి ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తారని పీలేరు మండలతెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వి.శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్లు, బూత్ ఏజెంట్లు,గ్రామ కమిటీ అధ్యక్షులు, టిడిపి అనుబంధ విభాగాల అధ్యక్షులు, ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

తుఫాను బాధిత రైతులకు రూ.15 వేలు నష్టపరిహారం చెల్లించాలి

జనసేన రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి డిమాండ్
తహసీల్దారు కార్యాలయం వద్ద జనసేన నిరసన
రైతాంగం దుస్థితిపై తహసీల్దారు మహబూబ్ చాంద్ కు వినతి

విశాలాంధ్ర-మదనపల్లి:తుఫాను ధాటికి నష్టపోయిన రైతాంగానికి రూ.15 వేలు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని, వైసిపి ప్రభుత్వం రైతుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం చేస్తోందని, తుఫాను సమాచారం సైతం రైతుల పట్ల ఉదారంగా ఆదుకోవడంలో విఫలమైందని జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి విమర్శించారు. తుఫాను దాటికి మదనపల్లె మండలంలో దెబ్బతిన్న పంటలను పరిశీలించి నష్టపోయిన రైతులను కలసి వివరాలు సేకరించారు. గురువారం మదనపల్లె తహసీల్దారు కార్యాలయం వద్ద రైతుల పట్ల వైసిపి ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దారు మహబూబ్ చాంద్ తో జనసేన పార్టీ తరపున రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి, జనసేన పార్టీ నాయకులు సమావేశమై రైతుల దుస్థితి వివరించి, వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలతో నష్ట పోయిన రైతాంగాన్ని ఉదారంగా ఆదుకోవాలని కోరారు. ఆరుగాలం కష్టపడి పంటపండించే రైతులు తీవ్రంగా నష్ట పోయారని వారికి ఎకరాకు రూ.15 వేలు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మదనపల్లె నియోజకవర్గంలోని నిమ్మనపల్లె, రామసముద్రం, మదనపల్లె మండలాలలోని రైతంగం తీవ్రంగా నష్టపోవడం జరిగిందన్నారు. జనసేన పార్టీ నాయకులతో కలిసి దెబ్బ తిన్న పంటలు పరిశీలించిన సమయంలో నిమ్మనపల్లె, పొన్నూటిపాలెం, అంకిశెట్టిపల్లె రైతుల దీన అవస్థ కళ్లారా చూడటం జరిగిందని అన్నారు. అగ్రికల్చర్ అధికారులు అప్పుడప్పుడు వెళ్లి చూడటమే కానీ, ఉన్నతాధికారులు, ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులు ఎవరు కూడా రైతుల దుస్థితి తెలుసుకుని పరామర్శించిన దాఖలు లేదన్నారు. రైతులను ఆదుకోవాలని, ప్రభుత్వం నష్ట పోయిన రైతులను గుర్తించి పరిహారం అందించాలని జనసేన పార్టీ తరపున తహసీల్దారుకు వినతిపత్రం సమర్పించడం జరిగిందన్నారు. నష్టపోయిన వరి, టమోటా, ఉద్యానవన, వాణిజ్య పంటలకు ఎకరాకు రూ.15 వేలు అందించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరామ్ రాయల్, రాష్ట్ర చేనేత ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర, పట్టణ అధ్యక్షులు నాయని జగదీష్, రూరల్ మండల అధ్యక్షులు గ్రానైట్ బాబు, రెడ్డెమ్మ, జంగాల గౌతమ్, జయ, నవాజ్, నాగ, లవన్న,జనార్దన్, రాజారెడ్డి, పవన్, నాగవేణి, ముజ్జల నవీన్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రహరీ గోడ కూలి మూడు రోజులు.. పట్టించుకోని అధికారులు

రాకపోకలకు అంతరాయం



విశాలాంధ్ర-పీలేరు:నేడు మేళ్లచెరువు హరిజనవాడ లో ఒక మహిళ పురిటి నొప్పులతో బాధపడుతుంటే 108 అంబులెన్స్ కు కాల్ చేశారు అయితే అంబులెన్స్ వెళ్లడానికి దారి లేక మేళ్లచెరువు జడ్పీ హైస్కూల్ అంబులెన్స్ నిలిచిపోయింది సంబంధిత బాధితులే సొంతంగా మట్టి తొలగించుకుని అంబులెన్స్ ని తీసుకెళ్లి పరిస్థితి నెలకొంది.అయితే బాధితులు మట్టి తొలగించుకుంటే స్కూల్లోని టీచర్లు చోద్యం చూస్తూ నవ్వుకుంటున్నారని బాధితులు వాపోయారు.అక్కడ స్కూల్ యాజమాన్యం కానీ అధికారులు గానీ నాయకులు గానీ ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదు.ఇకనైనా అధికారులు జోక్యం చేసుకొని రోడ్డు అడ్డంగా ఉన్న మట్టిని తొలగించి రాకపోకలకు అంతరాయం లేకుండా చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

14వార్డులో పారిశుద్ధ్య కార్యక్రమం

విశాలాంధ్ర-పీలేరు:14వ వార్డు రెండవ రోజు వార్డు బాట పారిశుద్ధ్య కార్యక్రమం లో సర్పంచ్ షేక్ జీనత్ షఫీ ఆధ్వర్యంలో జరిగాయి.ఈ కార్యక్రమంలో ఈవో ప్రసాద్ సానిటరీ ఇన్స్పెక్టర్ రవి మేస్త్రి ప్రతాప్ రెడ్డి, మరియు మేస్త్రి భాస్కర్, ఎలక్ట్రిషన్ ముబారక్ పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవత్ ప్రమాణ స్వీకారం

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సంబరాలు

విశాలాంధ్ర-మదనపల్లి :కాంగ్రెస్ నేత రెడ్డి సాహేబ్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణాలో సీఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడంతో కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. పలువురిని పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ కండువా కప్పారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో సైయద్ ఖాదర్ బాషా. షేక్ షాన్వాజ్,చరణ్.సాయిసందీప్, బానుప్రకాష్ రెడ్డిలు వున్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి సీనియర్ నాయకులు మీనాకుమారి, సురేంద్రరెడ్డి డాక్టర్ బాషా. ముబారక్ ఖాన్, గంగులప్ప. మహమ్మద్ పీర్.ఎల్ చలపతి. ఎస్ అన్వర్ భాష .పి వెంకటరమణ. వై రవి .బి శరత్ కుమార్ రెడ్డి .ఎస్ కే మహమ్మద్. అలీ ఎస్ .మహమ్మద్ రఫీ. పవన్ కుమార్ రెడ్డి .వై ఈశ్వరి. పిపాలేటి. సయ్యద్ ఖాసిం .సయ్యద్ బేగ్. ఆర్. నాగరాజు .అల్లా బక్షూ. అర్బాజ్. భయ్యా రెడ్డి. ఎస్ సయ్యద్ బాషా.తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను ఆశీర్వదించండి- ఎమ్మెల్యే చింతల

విశాలాంధ్ర-పీలేరు:రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ఆదరించి ఆశీర్వదించాలని పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా పీలేరు మండలం కాకులారం పంచాయితీ పరిధిలోని పెద్దగాండ్లపల్లి, చిన్నగాండ్లపల్లి,తుమ్మలవారిపల్లి,ఎర్రదొడ్డిగారిపల్లి,కొత్తపల్లి బంధార్లపల్లి ఆయన గడపగడపకు పర్యటించి వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలుపరిచిన సంక్షేమ పథకాలు గురించి ప్రజల నుండి అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటింటికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందాయని గ్రామస్తులు తెలిపారు. ఎమ్మెల్యే చింతల మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సాహసోపేతమైన పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్ర లోటు బడ్జెట్ ఉన్నప్పటి కూడా ప్రజల సంక్షేమం కోసం సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. సంక్షేమ పథకాలు అమలుపరచి అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందించుటకు తోర్పడ్డారని ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కంభం సతీష్ రెడ్డి, పీలేరు మండల వైసీపీ కన్వీనర్ దండు జగన్మోహన్ రెడ్డి, పీలేరు సర్పంచ్ జీనత్ షఫీ,వైయస్సార్సిపి ముఖ్య నాయకులు ఎంపీపీ ఆర్ ఓ ఉదయ్ కుమార్,వైసీపీ నేతలు ఆనంద, కాలనీ చిన్న, కాకులారంపల్లె సర్పంచ్,ఎంపీటీసీలు,వార్డు సభ్యులు, కార్యకర్తలు,చింతల అభిమానులు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఆప్టిమైజేషన్ టెక్నిక్స్ ఫర్ లెర్నింగ్

విశాలాంధ్ర-మదనపల్లి: ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఆప్టిమైజేషన్ టెక్నిక్స్ ఫర్ లెర్నింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అతిథులు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమం లో ముందుగా ఆయన మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకమైన ఐఈఈఈ వారి సహకారం తో మా కళాశాల నందు ఈ అంతర్జాతీయ సదస్సు ను నిర్వహించడం ఎంతో గర్వంగా ఉందని ఆయన న్నారు. ఈ కార్యక్రమానికి తైవాన్ లోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ సైన్స్, అకాడెమియా సినికా, ప్రొఫెసర్ డా. వెన్-లియాంగ్ హ్వాంగ్, జర్మనీ లోని ఈస్ట్‌బవేరియన్ టెక్నికల్ యూనివర్సిటీ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్ అంబర్గ్‌వైడెన్, ఎలక్ట్రికల్ విభాగం ఇంజనీరింగ్, మీడియా మరియు కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్ డాక్టర్ టట్యానా ఇవనోవ్స్కా , జపాన్ లోని గకుషుయిన్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ యుకారి శిరోటా, క్యాంపస్ హాగెన్‌బర్గ్ లోని యూనివర్సిటీ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్ అప్పర్ ఆస్ట్రియా ప్రొఫెసర్ డా. పీటర్ బర్గ్‌హోల్జర్, స్విట్జర్లాండ్ లోని విశ్వవిద్యాలయం అప్లైడ్ సైన్సెస్ ప్రొఫెసర్ డా. సెడ్రిక్ బోర్నాండ్ యు ఎస్ లోని యూనివర్సిటీ ఆఫ్ మెంఫిస్ గణితశాస్త్ర ప్రొఫెసర్ డా. రాబర్ట్ కోజ్మా మరియు ప్రొఫెసర్ సంఘమిత్ర బంద్యోపాధ్యాయ, మెషిన్ ఇంటెలిజెన్స్ యూనిట్ డైరెక్టర్, ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్స్టిట్యూట్, కోల్‌కతా ముఖ్య అతిథిలుగా పాల్గొనడము, మెషిన్ లెర్నింగ్ మరియు డేటా సైన్స్‌లో పని చేస్తున్న అకాడెమియా మరియు పరిశ్రమలకు చెందిన పరిశోధకులు, ఇంజనీర్లు మరియు శాస్త్రవేత్తలను వారి అప్లికేషన్‌లను ఒకచోట చేర్చడానికి ఒక ప్రధాన అంతర్జాతీయ సమావేశం కు నాందిగా ఈ కార్యక్రమం ను ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. ఇందులో ముఖ్యంగా తాజా రచనలు మరియు పరిశోధన ఫలితాలను ప్రదర్శించడానికి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సాఫ్ట్-కంప్యూటింగ్, ఇంటెలిజెంట్ సిస్టమ్స్, పర్సెప్షన్, కాగ్నిటివ్ సైన్స్, సైకాలజీ, డేటా అనాలిసిస్, ఐటీకి సంబంధించిన వివిధ సబ్జెక్టులపై ప్రత్యేక సెషన్‌లు ఈ కాన్ఫరెన్స్ లో ఉంటాయని ఆయన అన్నారు. కార్యక్రమం లో ప్రొఫెసర్ డా. వెన్-లియాంగ్ హ్వాంగ్, జర్మనీ మాట్లాడుతూ ఇలాంటి అంతర్జాతీయ సదస్సులు ప్రపంచం లో జరుగుతున్న నూతన పరిశోధనలను అందరికి పరిచయం చేయడానికి ఉపయోగపడుతాయని, సాంకేతిక రంగం లో ఉండే అనేక మంది పరిశోధకులు ఇంటర్ డిసిప్లినరీ పరిశోధనలు చేస్తున్నారని, మెషిన్ లెర్నింగ్ తో మొదలుకొని, డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి రంగాలలో దిన దినాభివృద్ధి జరుగుతున్నాయని, టెక్నాలజీ పరంగా ఎంతో ముందుకు వెళుతున్నాం అని ఆయన అన్నారు. పరిశోధన పత్రాలు ప్రఖ్యాతి

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

విశాలాంధ్ర-రాయచోటి: మండల పరిధిలోని నారాయణరెడ్డి పల్లి గ్రామం జగనన్న కాలనీ కి వెళ్లే ఆర్చి సమీపంలో ట్రాక్టర్ స్కూటర్ ఢీకొన్న సంఘ టనలో పి పవన్ (26) మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల మేరకు నారాయణ రెడ్డి పల్లి గ్రామం ఎర్రగుంట్ల హరిజనవాడకు చెందిన పవన్ తన ద్విచక్ర వాహనంలో రాయచోటికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొన్న సంఘటనలో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నట్లు తెలిపారు. మృతి చెందిన విషయం తెలుసుకొని భార్యా పిల్లలు గ్రామస్తులు సంఘటన స్థలానికి చేరుకుని బోరున విలపించారు. కూలి పనులు చేసుకుని భార్య బిడ్డలను పోషించుకునేవారని కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయినట్లు తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని మృతుడి బంధువులు కోరారు. ట్రాక్టర్ అదుపుతప్పి సైడ్ కాలువలోకి దూసుకెళ్లింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పంట నష్టపోయిన ప్రతి రైతును గుర్తించాలి

విశాలాంధ్ర-రాయచోటి: మిచింగ్ తుఫాన్ దాటికి పంట నష్టపోయిన ప్రతి రైతును గుర్తించాలని జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్ తెలిపారు. గురువారం తుఫాన్ దాటికి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. పంట నష్టపోయిన రైతుల వివరాలను పారదర్శకంగా సేకరించాలని వ్యవసాయ సిబ్బందిని ఆదేశించారు. అన్నమయ్య జిల్లావ్యాప్తంగా 12 మండలాలలో 77 గ్రామాలలో 1461 మంది రైతులకు చెందిన వరి, వేరుశనగ, మొక్కజొన్న తదితర పంటలు 590.6 హెక్టార్లలో నష్టం జరిగినట్లు తెలిపారు ఈ పంటల విలువ 6.89 కోట్ల రూపాయల విలువ ఉంటుందని ప్రాథమిక అంచనా వేసి ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. పంట నష్టపోయిన రైతులు ఎవరైనా ఉంటే వారి వివరాలు కూడా సేకరించి వెంటనే పంపాలన్నారు. అన్ని మండలాల వ్యవసాయ అధికారులను పంట నష్టం అంచనాలను పంపాలని ఆదేశించినట్లు తెలిపారు. ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చిన వెంటనే అన్ని గ్రామాలలో ఆర్.బి.కె సిబ్బంది నష్టపోయిన పంటలను పరిశీలించి రైతు వారి పంట నష్టం జాబితాను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కిషోర్ నాయక్, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఎస్ఐను కలిసిన వైఎస్ఆర్సీపీ నాయకులు



విశాలాంధ్ర-సిద్దవటం : సిద్దవటం ఎస్సైగా గురు వారం నూత నంగా బాధ్యతలు స్వీకరించిన పెద్ద ఓబన్న ను సిద్దవటం వైఎస్ఆర్సీపీ నాయకులు కుప్పం సుబ్బారెడ్డి, ఆలం చైతన్య, మాచనూరు సుబ్బారెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సైకు శాలువాతో సత్కరించి బొకేను అందజేశారు. ఎస్సై వారితో మాట్లాడుతూ గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు యితే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని వారికి సూచించారు.

జిల్లా రీ సర్వే ప్రాసెసింగ్ కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జిల్లా రీ సర్వే ప్రాసెసింగ్ కేంద్రాన్ని గురువారం ఉదయం స్థానిక రాయచోటి కలెక్టరేట్ వెనక వైపు ఉన్న సర్వే విభాగ కార్యాలయంలో ప్రారంభిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా ప్రారంభించిన రీ సర్వే ప్రాసెసింగ్ కేంద్రాన్ని జిల్లాలోని సర్వేయర్లందరూ ఉపయో గించు కోవాలని, రీ సర్వే కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలోని సర్వేయర్లు అందరికీ ఉపయోగకరమైన ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు అసిస్టెంట్ డైరెక్టర్ జయరాజ్ ను అభినందించారు. సర్వే శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జయరాజ్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాలలో పనిచేస్తున్న సర్వేయర్లు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని సర్వే శాఖ కమిష నర్ సిద్ధార్థ జైన్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రం రాయచోటిలో ప్రాసె సింగ్ కేంద్రాన్ని ప్రారంభిం చాలని అను కున్నామని, జిల్లా కలెక్టర్ సహాయ సహకారంతో ఈ కేంద్రాన్ని ప్రారంభిం చినట్లుగా తెలిపారు. ఈ కేంద్రం ద్వారా జిల్లాలోని అనేక చోట్లలో పనిచేస్తున్న సర్వేయర్లు జిల్లా కేంద్రానికి వచ్చి వారి రీ సర్వే కి సంబంధించిన పనులను పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ, సర్వే శాఖ ఏడి జయరాజ్, సర్వే శాఖ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

విజయవాడలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఈనెల 14వ తేదీన రాష్ట్ర రాజధాని విజయవాడలో ధర్నా చౌక్ వద్ద ఉదయం 11 గంటలకు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ రాష్ట్రంలో అనావృష్టి కారణంగా కరువు వలసల నివారించాలని రాయలసీమ జిల్లాలలో వలసల నివారణ కొరకు ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని ప్రతి మనిషికి ఏడాదికి 200 రోజులు పని కల్పించాలని రోజుకు వేతనం 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వలస కరువు నివారణకు ఉపాధి హామీ పనులు తక్షణం ప్రతి గ్రామంలో ప్రారంభించాలి నేడు స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ధర్నా కరపత్రాలను విడుదల చేయడం జరిగినది ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అన్నమయ్య జిల్లా సమితి అధ్యక్ష కార్యదర్శులు పందుగోలమని తోపు కృష్ణప్ప సి పిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ రసింహులు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టానికి కేంద్ర బడ్జెట్ లో 2 40000 నిధులు కేటాయించాలి ఉపాధి హామీ కూలీలకు జాబ్ కార్డు లోని ప్రతికూలికి 200 రోజులు పని దినాలు కల్పించాలి రోజుకు 600 రూపాయలు ఇవ్వాలి రెండు పూటలా పని దినమును తీసివేయాలి సమ్మర్ అలవెన్సును పునరుద్ధరించాలి ఉపాధి హామీ కూలీలకు నష్టం జరుగుతున్న ఎన్ఐసి సాఫ్ట్వేర్ను తీసివేసి పాత సాఫ్ట్వేర్ను కొనసాగించాలి పని అడిగిన వారం రోజుల లోపల పని కల్పించాలి లేదా నిర్దిష్ట సమయంలో పని కల్పించకపోతే చట్టంలో పొందపరిచిన నిరుద్యోగ భృతి ఖచ్చితంగా ఇవ్వాలి పని ప్రదేశాలలో చట్టంలో పొందపరి చిన ఫస్ట్ ఎయిడ్ కింద మెడి కల్ కిట్లు అందు బాటులో ఉంచాలి వడదెబ్బల నుండి కాపాడుకోవడానికి గుడారాలు ఏర్పాటు చే యాలి పనిముట్లు మజ్జిగ ప్యాకెట్లు మంచినీరు ప్ర యాణ సౌకర్యం కల్పిం చాలి పని ప్రదేశాలలో పని చేస్తూ ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలి ఉపాధి హామీ పనులు సక్రమంగా జరగాలంటే మేటీల వ్యవస్థను కొనసాగించాలి వారికి పనిపారం కాకుండా వారికి ఇచ్చే కమిషన్ పెంచాలి ఉపాధి హామీ లో పనిచేస్తున్న క్షేత్రస్థాయి సిబ్బందికి ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించి వారిపై వేధింపులు ఆపాలి మన భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 41 ప్రకారం పౌరులకు పని చేసే హక్కును కొనసాగింపుగా పని కల్పనకు చట్టబద్ధం చేస్తూ 2005లో కమ్యూనిస్టుల మద్దతుతో ఏర్పాటైన ఆనాటి యూపిఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించింది దీని ప్రకారం గ్రామీణ కూలీల వలసల నివారణకు కరువు నుండి కాపాడడానికి పని కల్పించాలని ఉద్దేశంతో ఏర్పాటైన ఉపాధి హామీ చట్టం నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒక పక్కన వలసల కొరకు పేదల కొరకు పని చేస్తామని చెబుతూనే ఉపాధి హామీ చట్టాన్ని తూర్పు గదుస్తున్నారని వాటికి నిధులు కూత పెడుతున్నారని వారు వాపోయారు ఈనెల 14వ తేదీన రాష్ట్ర రాజధానిలో జరిగే ధర్నాను అన్నమయ్య జిల్లా నుండి వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి రంగారెడ్డి దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి సుధీర్ పాల్గొన్నారు

మౌలిక సదుపాయాలు కల్పించాలి :సీపీఐ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని 11 వ వార్డులో మౌలిక సదుపాయాలు కల్పించాలని గురువారం సిపిఐ ఆధ్వర్యంలో వార్డు సచివాలయం ఎదుట వార్డులోని ప్రజలతో కలిసి ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్టు మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని ఎందుకు నిదర్శనం కనీస మౌలిక సదుపాయాలైన సిసి రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ వీధి దీపాలు త్రాగునీరు వంటి సౌకర్యాలకు నోచుకోలేదని ఎప్పుడో ఎన్నికల ముందు నాయకుల హడావిడి చూసాము తప్ప ఇప్పటివరకు వార్డు కౌన్సిలర్ గాని స్థానిక శాసనసభ్యులు శ్రీకాంత్ రెడ్డి గాని నాలుగు సంవత్సరాల కాలంగా ఇటువైపు తొంగి చూడలేదని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు ఎక్కడో కొన్ని చోట్ల మాత్రం అవి చేశాం ఇవి చేశామని సిబ్బందిని వేసుకొని తిరుగుతూ హడావిడి చేస్తున్నారు తప్ప పూర్తిస్థాయిలో మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదన్నారు మున్సిపాలిటీ పరిధిలోని ప్రజల నుండి అన్ని రకాల పన్నులు వసూలు చేస్తూ వారికి సౌకర్యాలు కల్పించడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారు సమాధానం చెప్పాలన్నారు ఇప్పటికైనా కనీసం సిసి రోడ్లు అండర్ డ్రైనేజీ వ్యవస్థ వీధి దీపాలు తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని లేని పక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి సుమిత్ర మహిళా సంఘం నాయకులు అరుణ సన సిపిఐ పట్టణ నాయకులు నరసింహులు రామంజులు వార్డులోని ప్రజలు పాల్గొన్నారు

రైతులకు ఉపయోగం ఆర్.బి.కె చానల్

విశాలాంధ్ర-రాయచోటి: పంట కాలాలను అనుసరించి వ్యవసాయంలో పంటల సాగు యాజమాన్య పద్ధతులను, సేద్యంలో ఆధునిక పోకడలను వివరించే ఏకైక వేదిక ఆర్ బి కే ఛానల్. ప్రతి మాసంలో కర్షకులు చేపట్టే వ్యవసాయ పనుల గురించి నిపుణులైన శాస్త్రవేత్తలు అనుభవం కలిగిన అభ్యుదయ రైతుల ద్వారా సాగుబడిలో మెలకువలను రైతాంగానికి తెలియజేయడంలో ఆర్ బి కే ఛానల్ ఎంతో ప్రాచుర్యం పొందిందని సంబేపల్లి వ్యవసాయ సహాయకురాలు శశికళ అన్నారు. ప్రతినెల ఆర్బికే ఛానల్ ద్వారా ప్రసారమయ్యే సాగు సమాచార అంశాలను వివరించారు. ఈనెల 7వ తేదీ ఉదయం 11 గంటల ప్రసారాలలో వరి కోత అనంతరం స్వల్పకాల అపరాల సాగు యాజమాన్యం గురించి శాస్త్రవేత్త డాక్టర్ జె సతీష్ బాబు వివరిస్తారన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు గంటలకు జంట సాళ్ళల్లో మొక్కజొన్న విత్తుట గురించి వివరిస్తారన్నారు. 8 తేదీ ఉదయం రేగు సాగులో మెలకువలు సాయంత్రం ఉద్యాన పంటలలో జీవన ఎరువుల ప్రాముఖ్యం గురించి శాస్త్రవేత్తలు తెలియజేస్తారన్నారు. 11వ తేదీ ఉదయం ఉద్యాన పంట సాగులో భాగంగా టమోటాలు మేలైన యాజమాన్య పద్ధతులు సాయంత్రం పూల సాగులో అభ్యుదయ రైతు శరవణన్ అనుభవాలను వివరిస్తారన్నారు. 12వ తేదీ ఉదయం రబీ నారుమడి తయారీ యాజమాన్యం వివిధ విత్తు పద్ధతులను సస్య విజ్ఞాన విభాగం శాస్త్రవేత్త మానుకొండ శ్రీనివాస్ వివరిస్తారన్నారు. సాయంత్రం మినుము పెసరా లో సస్య రక్షణలో ఎర్ర పంటల సాగును రైతులకు తెలియజేస్తారన్నారు. 13వ తేదీ ఉదయం 300 రకాల మొక్కలతో నర్సరీ సాయంత్రం ఆరుతడి పశుగ్రాసల సాగుపై మెలకువలను ఏలూరు జిల్లా పశుసంవర్ధక శాఖ సహాయ శస్త్ర చికిత్స వైద్యులు వివరిస్తారన్నారు. 14వ తేదీ ఉదయం ఆర్బికే ఛానల్ నందు కార్శి చెరకు యాజమాన్యంపై ఉయ్యూరు సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి వివరిస్తారని తెలిపారు. సాయంత్రం విభిన్న పద్ధతుల్లో వరిలో కలుపు నివారణ చర్యలపై ప్రసారం ఉంటుందన్నారు. అలాగే 15వ తేదీ ఉదయం మిద్దె తోటలలో కూరగాయల పెంపకం మేలైన యాజమాన్య పద్ధతులపై వెంకట రామన్నగూడెం కేవీకే శాస్త్రవేత్త వెంకటసుబ్బయ్య వివరిస్తారన్నారు. సాయంత్రం మామిడి పూత సమయంలో పురుగులు, తెగుళ్ల నివారణ కార్యక్రమం ప్రసారమవుతుందని పేర్కొన్నారు. 16వ తేదీ ఉదయం చామంతి సాగులో రైతు అనుభవాలు సాయంత్రం తుఫానుల-మత్స్యకారులు తీసుకోవలసిన జాగ్రత్తలు ప్రసారం అవుతాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమాలన్నీ ఉదయం 11 గంటలకు, సాయంత్రం 4 గంటలకు పైన తెలిపిన తేదీలలో ఆర్బికే ఛానల్ నందు ప్రసారమవుతాయని జిల్లా వ్యవసాయాధికారి ఆదేశాల మేరకు ఆమె వివరించారన్నారు.

అకాల వర్షం.. వరి పంటకు తీరని నష్టం

విశాలాంధ్ర-రామసముద్రం: గడచిన మూడు రోజులుగా మండలంలో కురిసిన వర్షానికి వరి పంటకు తీరని నష్టం కలిగిందని రైతులు కన్నీటి పర్యంతమ వుతున్నారు. పంట చేతికి వచ్చే సమయంలో తుఫాను వల్ల తీరని నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని మాలేనతం పెద్దకురప్పల్లె కాపల్లి అరికెల మానేవారిపల్లె పంచాయతీలలో వరి పంట తుఫాను దాటికి ధ్వంసమై నష్టం జరిగిందని రైతులు పేర్కొంటున్నారు. 550 హెక్టార్లలో ఓరి సాగు చేసినట్లు అధికార క లెక్కలు ప్రభుత్వం క్షేత్రస్థాయిలో అధికారుల తోపరిశీలించి దరిన నష్టానికి ఆర్థిక చేయూతనివ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

పందులు, కుక్కలను నియంత్రించండి

కమీషనర్‌కు కౌన్సిలర్ 'ఆలీ' వినతి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : నగర పంచాయతీ పరిధిలోని రాణివనం ప్రాంతం 20వ వార్డులో విచ్చలవిడిగా సంచరి స్తున్న పందులు, కుక్కలను నియంత్రించాలని కోరుతూ వార్డు కౌన్సి లర్ మహ్మద్ఆలీ గురువారం మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్‌కు వినతిపత్రం అందజేశారు. వీటి విషయమై కౌన్సిల్ సమావేశాల్లో సభలో ప్రస్తావించడం తో పాటు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు లేకపోవడంతో మరోమారు విజ్ఞప్తి చేయాల్సి వస్తోందని ఆలీ ఆవేదన వ్యక్తం చేశారు. పందులు, కుక్కల వలన ప్రాణాంతక వ్యాధులు, రోడ్డు ప్రమాదాలకు గురికా వడం జరుగుతోందని ఆయన ఆ వినతిపత్రంలో గుర్తుచేశా రు. ఇప్పటికైనా అధికారులు చర్యలకు ఉపక్రమించాలని వినతిచేశారు.

దాసరి వారి గృహ ప్రవేశవేడుకల్లో భూపేష్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పుర పాలిక పరిధి క్రాంతినగర్‌లో దాసరి గంగి రెడ్డి (సింగపూర్) నూతన గృహ ప్రవేశవేడుక గురువారం జరిగింది. కార్యక్రమంలో గంగిరెడ్డి బంధువులతో పాటు పలు రాజకీయ పార్టీలకు చెందిన ప్రముఖులు, వ్యాపార, ఉద్యోగ రంగాలకు చెందిన పలువురు పాల్గొని గంగిరెడ్డికి శుభాకాం క్షలు తెలిపారు. ఈ వేడుకకు జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన పూజలలో భూపేష్ పాల్గొన్నారు. అనంతరం ఆయన అక్కడే కొద్దిసేపు గడిపి పలువురితో మాట్లాడారు. తుఫాన్ వర్షంతో పంటలకు ఏ మేరకు ప్రయోజనం చేకూరిందో, బుడ్డశనగ పంట సాగుచేసుకొనే అవకాశాలపై ఆయన చర్చించారు. ఈ వర్షంతో పంట సాగుకు అవసరమైన పదును అయిందా లేదా అంటూ ఆరా తీశారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఏర్పాటు అంశంపై కూడా భూపేష్ మాట్లాడడం కనిపించింది. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డితో పాటు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర-కడప రూరల్: పులివెందుల పట్టణంలోని శ్రీపద్మావతి సమేత వెంకట రమణస్వామి ఆలయంలో గురు వారం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీవారి కల్యాణం పురస్కరించుకుని బిఎస్ఆర్ ట్రాన్స్‌ఫోర్ట్ కాంట్రాక్టరు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కాగా ఈ సందర్భంగా శ్రీవారి కల్యాణం అంగరంగ వైభవం గా నిర్వహించారు. విశేష సంఖ్యలో భక్తులు శ్రీవారి కల్యాణా న్ని కనులారా వీక్షించి అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.

రాజంపేటలో జనసేన జెండాను ఎగర వేద్దాం: యల్లటూరు

విశాలాంధ్ర-రాజంపేట : జనసేన నేతలందరూ కలిసికట్టుగా పయనించి పార్టీ బలోపేతానికి కృషి చేసి నియోజకవర్గంలో జనసేన జెండా ఎగురవేయాలని డి ఆర్ డి ఏ మాజీ అధికారి యల్లటూరు శ్రీనివాసరాజు అన్నారు. అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో ఇటీవల పార్టీ తీర్థం పుచ్చుకున్న ఆయన మంగళగిరి నుంచి రాజంపేటకు విచ్చేసిన సందర్భంగా సిద్ధవటం నుంచి రాజంపేట పాత బస్టాండ్ వరకు భారీ వాహనాలతో, వందలాదిమంది కార్యకర్తలతో ర్యాలీగా విచ్చేశారు. ఈ ర్యాలీలో జనసైనికు లు, కార్యకర్తలు, అభిమానులు అడుగడుగునా ఆయనకు నీరాజనం పలికారు. అనంతరం పట్టణ శివారులోని న్యూ ఆంధ్ర కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన జనసేన జనసేన ఐక్య సమ్మేళన వేదికలో ఆయన ప్రసంగిస్తూ పవన్ కళ్యాణ్ ఆశయాలు, జనసేన సిద్ధాంతాలు తనను ఆకర్షించాయని., ప్రజాసేవ చేసేందుకు జనసేన పార్టీనే తనకు సరైన వేదిక అని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఇందుకుగాను రాష్ట్రస్థాయి ఉన్నతాధికారాన్ని నాలుగు సంవత్సరాల మునుపే స్వచ్ఛందంగా విరమించుకున్నట్లు తెలిపారు. టిక్కెట్టు ఎవరికి కేటాయించినప్పటికీ నియోజక వర్గంలోనూ, రాష్ట్రం లోనూ జనసేన జెండా ఎగురవేసేం దుకు వివిధ హోదాలలోని నేతలు, నాయకులు, కార్యకర్త లు, అభిమానులు ఐకమత్యంతో సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పార్లమెంట్ ఇంచార్జి సయ్యద్ ముఖరం చాన్, అసెంబ్లీ ఇంచార్జి మలిశెట్టి వెంకట రమ ణ, రాష్ట్ర నాయకులు తాతంశెట్టి నాగేంద్ర, షబ్బీర్ అలీ, సింగం శెట్టి నాగేంద్ర, శివరామరాజు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

నూతన కార్యాలయం ప్రారంభించిన యల్లటూరు: ఒంటిమిట్ట సిద్ధవటం మండల ప్రజలకు, అభిమానులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండే విధంగా గురువారం ఆయన ర్యాలీ సందర్భంగా మాధవరం లో జనసేన పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఆయా ప్రాంతాల లోని ప్రజలకు, కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ ముకురం చాన్, రైల్వే కోడూరు జనసేన నాయకులు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులోకి కెఎస్‌హెచ్ హాస్పిటల్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరం బాలాజీ నగర్ మెయిన్ రోడ్ లో సబ్ రిజిస్టర్ ఆఫీస్ ఎదురుగా కె ఎస్ హెచ్ హాస్పిటల్ అందుబాటు లోకి గురువారం తీసుకొచ్చామని పురిటి బిడ్డల స్పెషలిస్ట్ డాక్టర్ కరిముల్లా సద్దాం హుస్సేన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ లోనే మొట్టమొదటి సారిగా కడప నగరం లోనికి పురిటి పిల్లలు చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించామన్నారు. 24 గంటలు పురిటి చిన్నపిల్లల అత్యవసర చికిత్సల అందుబాటు లో ఉంటాయన్నారు. మా హాస్పిటల్ నందు వెంటిలేటర్ సౌకర్యం ఉందన్నారు. అలాగే నెలలు నిన్నని తక్కువ బరువు గల పురిటి పిల్లల చికిత్స అందిస్తామన్నారు. అత్యవసర ఎన్ ఐ సి యు సౌకర్యం కలదన్నారు పురిటి పిల్లల చిన్నపిల్లల ఆపరేషన్ సౌకర్యం కలదు అన్నారు చిన్నపిల్లల గుండె స్కాన్ అల్ట్రా సౌండ్ సౌకర్యం మా హాస్పిటల్ లోనే కలదు అన్నారు మా హాస్పిటల్ నందు 24 గంటలు రక్త పరీక్షలు ఎక్రే మందుల సౌకర్యాలు అందుబాటులో ఉంటాయన్నారు గతంలో ఏ చిన్న అసౌకర్యం కలిగిన తిరుపతి కర్నూలు బెంగళూరు లాంటి ప్రాంతాలకు వెళ్లకుండా అన్ని సౌకర్యాలతో మా హాస్పిటల్ నందు అత్యవసర కేసులు చూడబడును అన్నారు. ఈ కార్యక్రమంలో నగరంలోని ప్రముఖ డాక్టర్లు, శ్రేయోభిలాషులు, మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ బ్యాంకు వారిచే కిడ్స్ బ్యాంక్ ఖాతాలు

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్ వారిచే చిన్నపిల్లలకు పొదుపు ఖాతాలను పిల్లల పేరు మీద ఖాతాలు తెరవబడునని స్థానిక కడప జిల్లా కో-ఆపరేటివ్ సొసైటీ బ్యాంకు మేనేజర్ వై. నారాయణరెడ్డి తెలిపారు. పిల్లలు తమ డబ్బులను వృధా చేయకుండా ఈ కిడ్డీ బ్యాంక్ ద్వారా డబ్బులు దాచుకునే అవకాశం పిల్లలకు కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఏజీఎం పి.నారాయణరాజు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

పారదర్శకతతో తుది ఓటర్ల జాబితా సిద్ధం చేయండి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : పారదర్శకతతో తుది ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి తహశీల్దార్ బి రామమోహన్, డిఎల్ డిఓ నరసిం హమూర్తి విఆర్ఓలను, బిఎల్ఓ లను ఆదేశించారు. గురువారం సాయంత్రం తహశీల్దారు కార్యాలయంపైన సమావేశం హాలులో ఏర్పాటు చేసిన విఆర్ఓలకు, బిఎల్ఓ లకు ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే అనేక మార్లు సమావేశాలు ఏర్పాటు చేసి ఓటర్ల జాబితాపై పూర్తి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఓటర్ల జాబితాలో తప్పులు దొర్లితే విఆర్ఓలు, బిఎల్ఓ లు ప్రధాన భాద్యత వహించాల్సిందే అన్నారు. వచ్చిన క్లెయిమ్స్ అన్నింటినీ పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు ప్రొసీజర్ ప్రకారం క్లియర్ చేసుకోవాలన్నారు. రాజకీయ పార్టీల అనుమానాలకు అపోహలకు అవకాశం ఇవ్వరాద న్నారు. ఓటర్ జాబితాకు సంబంధించిన కార్యక్రమాల్ని ప్రణాళిక బద్ధంగా పూర్తి చేసి అప్డేట్ చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల స్థితి ఓటర్ల జనాభా నిష్పత్తి, లింగ నిష్పత్తి రాజకీయ పార్టీల ఫిర్యాదులు ఎపిక్ కార్డుల వంటి అంశాలపై తీసుకోవాల్సిన చర్యల గురించి విఆర్ఓలకు, బిఎల్ఓ లకు దిశా నిర్దేశం చేశారు. అబ్జర్వర్స్ ఆకస్మిక తనిఖీలు ఉంటాయి, జాగ్రత్తగా విధులు నిర్వహిం చా లన్నారు. పోలింగ్ బూత్‌ల వద్ద అన్ని సౌకర్యాలు ఉన్నాయా లేవా గుర్తించాలన్నారు. లేని యెడల సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ తాసిల్దారు డి అమరేశ్వరి, ఆర్ఐ రాజశేఖర్, రీసర్వే డిప్యూటీ తహశీల్దారు మానస, సర్వేయర్ సుదర్శన్, సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జున రెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్లు పెనుగొండ సుబ్బరాయుడు, కిరణ్ కుమార్, సాయి రాఘవేంద్ర, విఆర్ఓలు బిఎల్ఓలు పాల్గొన్నారు.

ఎల్‌హెచ్ఎంఎస్ సేవలు వినియోగించుకోండి : ఎస్పీ

విశాలాంధ్ర-కడప : ఇళ్లకు తాళం వేసి ఊళ్లకు వెళ్లే సమయం లో ఎల్‌హెచ్ఎం ఎస్ సేవలు వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలో దొంగతనాలు జరుగ కుండా ఉండేందుకు జిల్లాలో అన్ని సబ్ డివిజన్ కమాండ్ కంట్రోల్ కేంద్రాల్లో ఎల్‌హెచ్ ఎం ఎస్ కెమెరాలు అందుబాటు లో ఉన్నాయని, బ్లూ కోల్ట్, రక్షక్ బృందాల సాయంతో వాటిని సద్వినియో గం చేసుకోవాలని జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ పేర్కొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన మాధవి రెడ్డి

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజవర్గంలోని ఆరు మండలాల్లో జరుగుతున్న పలు వివాహ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న మాజీ ఎమ్మెల్యే గడికోట గడికోట ద్వారకానాథ్ రెడ్డి సతీమణి మాధవి రెడ్డి కార్తీక మాసంలో జరిగే వివాహాల్లో చురుకుగా పాల్గొంటున్నారని గురువారం తెలియజేశారు. రామాపురం మండలం సరస్వతి పల్లి గ్రామం నాయన వారిపల్లికి చెందిన గాలివీటి కదిరిప్ప నాయుడు కుమారుడు శివప్రసాద్ నాయుడు వివాహవేడుకలలో ఆమె పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర -మైలవరం : మండలంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని మండల అధ్యక్షురాలు చేరెడ్డి సావిత్రి అధికారులను అదేశించారు. గురువారం సాయంత్రం మండలంలోని తలమంచి పట్నం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి సావిత్రి, వైకాపా నేత చెన్నకేశవ రెడ్డి మాట్లాడుతు నవరత్నాలు పథకంలో వున్నా ప్రతి ఒక్క పథకం అందరికి అందుతున్నాయని ఇంకా అర్హులై ఉండి లబ్ది పొందని వారు ఆయా గ్రామ సచివాలయంలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇంకా ఏదైనా కారణాలతో పథకాలు అందుకుంటే నేరుగా మండల అధ్యక్షురాలి కార్యాలయం లో తమను సంప్రదిస్తే పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి మహేశ్వర రెడ్డి , మండల అభివృద్ధి అధికారి రామచంద్రారెడ్డి, నేతలు చేరెడ్డి చెన్నకేశవ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి, వినయ్ కుమార్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, సచివాలయం అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.